www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
21-02-2025

సంపుటి : 01 । సంచిక : 290 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్






## ఢిల్లీ ముఖ్యమంత్రిగా
# రేఖా గుప్తా ప్రమాణం

### నాలుగో మహిళా సీఎంగా రికార్డు

- సీఎంతో పాటు ఆరుగురు మంత్రులు ప్రమాణ స్వీకారం
- ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు,చంద్రబాబు హాజరు
- ప్రమాణం చేసిన గంటల్లోనే సీఎంగా ఛార్జ్ తీసుకున్న రేఖా గుప్తా..

దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న బీజేపీ.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** దేశ రాజధాని ఢిల్లీలో 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాషాయ జెండా రెపరెపలాడింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. నగరంలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేఖా గుప్తా చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీకి తొమ్మిదో సీఎంగా, నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా రికార్డు సృష్టించారు. అంతకుముందు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రులుగా సేవలందించిన విషయం తెలిసిందే. ఇక, సీఎం రేఖా గుప్తాతోపాటు ఆరుగురు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. పర్వేశ్ వర్మ, ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, పంకజ్ సింగ్, కపిల్ మిశ్రా, రవీంద్ర ఇంద్రజ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

**అట్టహాసంగా ప్రమాణ స్వీకారం..**

రామ్‌లీలా మైదానంలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రదాన్,

మిగతా2లో...

## జడ్జిలపై విచారణ
# ఉత్తర్వులు ఆందోళనకరం

- లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే
- కేంద్రప్రభుత్వం, లోక్‌పాల్ రిజిస్ట్రార్‌లకు సుప్రీంనోటీసులు



**ఢిల్లీ:** హైకోర్టు జడ్జిలను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఆ ఉత్తర్వులు ఆందోళనకరమంటూ ఈసందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం, లోక్‌పాల్ రిజిస్ట్రార్‌లకు నోటీసులు పంపింది.హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై దాఖలైన రెండు ఫిర్యాదులను లోక్‌పాల్ విచారిస్తోంది. లోకాయుక్త చట్టం 2013 ప్రకారం హైకోర్టు జడ్జిలను విచారించే అధికారం తమకు ఉందంటూ జనవరి 27న ఉత్తర్వులు జారీచేసింది. ఈనేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టి.. స్టే విధించింది. అలాగే సదరు హైకోర్టు న్యాయమూర్తి పేరును బయటకు వెల్లడించొద్దని ఫిర్యాదుదారుడిని ఆదేశించింది.




# విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు

- విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేం
- స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రము అందించలేదు
- రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాల్సిన అవశ్యకత ఉంది
- జాతీయ ఉన్నత విద్యాసమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యలు

**విశ్వంభర, తిరువనంతపురం:** విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదని ఇది ఉమ్మడి జాబితాలోని అంశమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కస్పష్టం చేశారు. తిరువనంతపురం జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన

మిగతా2లో...

## హైడ్రాపై హైకోర్టు
# మరోసారి సీరియస్

- సెలవుదినాల్లో కూల్చివేతలు చట్ట విరుద్ధమని చెప్పాం
- నిబంధనలు పాటించరా.. న్యాయస్థానం ఆదేశాలంటే లెక్కలేకుండా వ్యవహరిస్తారా..
- హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌పై ధర్మాసనం ఆగ్రహం



2



## మరోసారి కాళేశ్వరం
# విచారణ కమిషన్ గడువు పొడిగింపు

- ఏప్రిల్ 30వ తేదీ వరకూ పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ
- ఈసారి గత ప్రభుత్వ పెద్దలను కూడా విచారణకు పిలిచే అవకాశాలు

2



## ఎస్సీ వర్గీకరణలో మోడీ, రేవంత్
# పాత్ర శూన్యం

- సుప్రీంకోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయి
- దళితుల మధ్య పంచాయతీ పెట్టవద్దు
- ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి
- అంబేద్కర్ 125 అడుగుల విగ్రహానికి కనీసం పూలదండలుకూడా వేయడంలేదు
- అంబేద్కర్ జయంతిలోపు కేబినెట్ మొత్తం పూలదండలు వేయాలి
- స్పందించకపోతే మేమే గేట్లు బద్దలుకొట్టుకొని వెళ్తాం
- ఎంఎల్‌సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**విశ్వంభర, హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో దళితబంధు సాధన సమితి సమావేశం నిర్వహించారు.

మిగతా2లో...

## ప్రాజెక్టులతో నీళ్లు రాలేదు కానీ..
# వాళ్ల జేబులు నిండాయి



- కేసీఆర్ హయాంలో లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఒక్క ఎకరం ఆయకట్టు రాలేదు
- నది జలాల వాట కోసం కేంద్రంతో పోరాడకుండా తెలంగాణకు అన్యాయం చేశారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ధ్వజం

**విశ్వంభర, హైదరాబాద్:** కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన ప్రాజెక్టులతో నీళ్లు రాలేదు కానీ.. వాళ్ల జేబులు నిండాయని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలో లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి పాలనా కాలంలోనే కూలిపోయిందని...పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఒక్క ఎకరం ఆయకట్టు రాలేదని ఉత్తమ్ ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో

మిగతా2లో...

# నూతన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మర్యాధపూర్వకంగా కలిసిన జ్ఞానేశ్ కుమార్



**ఢిల్లీ:** దేశ 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషీ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరిద్దరినీ ఆయా పదవుల్లో

మిగతా9లో...

## రూ.లక్ష లంచం తీసుకుంటూ..
# ఏసీబీకి చిక్కిన ఎస్సీ సహకార సంస్థ జనరల్ మేనేజర్

- కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించేందుకు రూ.లక్షా 33వేలు డిమాండ్
- లంచం ఇస్తున్న సమయంలో దాడిచేసి పట్టుకున్న అవినీతి నిరోధకశాఖాధికారులు



**విశ్వంభర, హైదరాబాద్:** అవినీతి నిరోధక శాఖ వలకు ఎస్సీ సహకార అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ బి.ఆనంద్ కుమార్ చిక్కారు. కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించేందుకు ఆనంద్‌కుమార్ రూ.1.33లక్షలు డిమాండ్ చేశారు. వివిధ నిర్మాణ పనులు చేసినందుకు గుత్తేదారుకు రూ.33,32,350లు మంజూరయ్యాయి. అయితే, బిల్లు

మిగతా2లో...



## న్యాయపరంగా కొట్లాడాలి కానీ..
# చంపేస్తారా?

- రాజలింగమూర్తి హత్యఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం
- కేసీఆర్‌పై న్యాయపోరాటం చేస్తున్న చక్రధర్‌గౌడ్‌కు రక్షణ కల్పిస్తాం
- కేసీఆర్ నుంచి ప్రాణభయముంటే ప్రభుత్వాన్ని సంప్రదించాలి
- మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి

2

## తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు
# కేటాయించాం

- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధం
- ఆరు గ్యారంటీలు అమలు చేయలేక..కేంద్రంపై దుష్ప్రచారం
- కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా?
- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**విశ్వంభర, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధం. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించాం. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు కాంగ్రెస్

మిగతా2లో...

# ఎస్సీ వర్గీకరణలో మోడీ, రేవంత్ పాత్ర శూన్యం

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్గీకరణ విషయంలో ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరి పాత్ర శూన్యమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయని చెప్పారు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. దళితుల మధ్య పంచాయతీ పెట్టవద్దు.. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారని ఆరోపించారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారని మండిపడ్డారు. వర్గీకరణ వంకతో జాబు క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూ లేదు చూలు లేదన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారని విమర్శించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. ఏడాదిలోనే అప్పుల కుప్పగా మార్చారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశారు. అవాకులు, చెవాకులు పేలటం కాదు.. దమ్ము, ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులు ఇచ్చి చూపించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలన్నారు. ఎస్సీలకు గత బడ్జెట్‌లో 33 వేల కోట్లు కేటాయించి.. కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారని అన్నారు. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం లేని ప్రభుత్వం అని విమర్శించారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి రోజున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కనీసం పూలదండలు కూడా వేయడం లేదని అన్నారు. అంబేద్కర్‌ను, ఆయన వారసులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని సీరియస్ అయ్యారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల విగ్రహానికి కేబినెట్ మొత్తం వెళ్లి పూలదండలు వేయాలి.. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి మేమే అంబేద్కర్‌ను గౌరవించుకుంటామని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది.. అందుకే అంబేద్కర్‌పై ప్రేమను ప్రదర్శించడానికి 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు, రాష్ట్ర ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. రెండు మూడేళ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం..

**మొదటిపేజీ తరువాయి**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ సహా 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, బీజేపీ నేతలు, వ్యాపార, సినీ ప్రముఖులు హాజరయ్యారు.

అంతకుముందు సీఎం రేఖా గుప్తా తన నివాసం నుంచి భారీ ర్యాలీగా రామ్‌లీలా మైదానానికి చేరుకున్నారు. మార్గం మధ్యలో మార్గట్ వాలే బాబా టెంపుల్‌లో పూజలు చేశారు. ఇదిలా ఉండగా.. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా రామ్‌లీలా మైదానం వద్ద 25 వేల మందితో భారీ భద్రత ఏర్పాటు చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ భద్రతను నిర్వహించారు.

**ప్రమాణం చేసిన గంటల్లోనే సీఎంగా ఛార్జ్ తీసుకున్న రేఖా గుప్తా..**

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ఛార్జ్ తీసుకున్నారు. నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన గంటల వ్యవధిలోనే ఆమె సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.గురువారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి సీఎం రేఖా గుప్తా ఢిల్లీ సచివాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సీఎం ఛాంబర్‌లోకి వెళ్లిన రేఖా గుప్తా.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా, రెండో మహిళా బీజేపీ సీఎంగా రికార్డు సృష్టించారు.

**ఢిల్లీ సీఎం, మంత్రుల ప్రొఫైల్ ఇదే..**

**రేఖా గుప్తా:** ఢిల్లీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేఖా గుప్తా తొలి సారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బీజేపీకి చెందిన సుష్మా స్వరాజ్, కాంగ్రెస్‌కు చెందిన షీలా దీక్షిత్, ఆప్‌కు చెందిన ఆతిషీ తర్వాత ఢిల్లీకి నాలుగవ మహిళా సీఎంగా బాధ్యతలు చేపట్టారు. హర్యానాలోని జింద్‌లో జన్మించిన రేఖా గుప్తా.. వృత్తిరీత్యా లాయర్. ఆమె బనియా సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు. బనియా సామాజిక వర్గం మొదటి నుంచి బీజేపీకి గట్టి మద్దతుదారులుగా ఉన్నారు. ఏబీవీపీ నుంచి రాజకీయ ప్రారంభించిన రేఖా గుప్తా.. 1996-97లో ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. 2007లో పీతంపుర నార్త్ నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా పని చేశారు.

**పర్వేశ్ వర్మ:** ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రివాల్‌ను ఓడించి పర్వేశ్ వర్మ అందరి దృష్టిని ఆకర్షించారు. జాట్ సామాజిక వర్గానికి చెందిన వర్మ తండ్రి షాహిబ్ సింగ్ వర్మ గతంలో ఢిల్లీకి ముఖ్యమంత్రిగా పని చేశారు. వెస్ట్ ఢిల్లీ నుంచి రెండు సార్లు ఎంపీగా పని చేసిన వర్మ గతంలో మతపరమైన వ్యాఖ్యలు చేసి వివాదాస్పదమయ్యారు. మొదటి నుంచి సీఎం రేసులో ఉన్న వర్మకు ఆ పదవి దక్కక పోయినా.. కేబినెట్‌లో చోటు దక్కింది.

**ఆశీశ్ సూద్:** జనక్‌పురి నుంచి ఎన్నికైన ఆశీశ్ సూద్ ఒక పంజాబీ. సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ పక్ష నాయకుడిగా పని చేసిన అనుభవం ఉంది. పార్టీలో కింది స్థాయి నుంచి పని చేసిన అనుభవం ఉన్న నాయకుడు. ఏబీవీపీ నుంచి ప్రస్థానం ప్రారంభించిన ఆశీశ్ సూద్.. గోవా బీజేపీ ఇంచార్జిగా, జమ్ము కశ్మీర్ సహ ఇంచార్జిగా పని చేశారు. ఢిల్లీ బీజేపీకి వెన్నుదన్నుగా ఉన్న నాయకుడు. అందుకే బీజేపీ ఆయనకు కేబినెట్‌లో చోటు కల్పించింది.

**మజీందర్ సింగ్ సిర్సా:** ఢిల్లీలోని సిక్కు సామాజిక వర్గానికి చెందిన కీలక నాయకుడు. గతంలో ఆయన అకాలీదళ్‌లో ప్రభావవంతమైన నాయకుడిగా పని చేశాడు. బీజేపీలో చేరిన తర్వాత ఆయనకు జాతీయ కార్యదర్శిగా పదవి దక్కింది. ఢిల్లీ సిక్కు గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్నారు. రాజౌరీ గార్డెన్ నియోజకవర్గం నుంచి గెలిచిన మజీందర్ సింగ్ ఆప్ కన్వీనర్ కేజ్రివాల్‌పై పలు విమర్శలు, ఆరోపణలు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.

**రవీందర్ ఇంద్రజ్ సింగ్ :** మాజీ ఎమ్మెల్యే ఇంద్రజ్ సింగ్ కుమారుడే రవీందర్ ఇంద్రజ్ సింగ్. దళిత సామాజిక వర్గానికి చెందిన రవీందర్ బవానా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఢిల్లీ బీజేపీలో దళిత నాయకుడిగా గుర్తింపు పొందారు. బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ ఎగ్జిక్యూటీమ్ మెంబర్‌గా పని చేస్తున్నారు.

**కపిల్ మిశ్రా:** రేఖా గుప్తా కేబినెట్‌లో పిన్నవయస్కుడిగా గుర్తింపు పొందారు. గతంలో ఆప్ ప్రభుత్వంలో కూడా కేబినెట్ మినిస్టర్‌గా పని చేశారు. అయితే అర్వింద్ కేజ్రివాల్‌పై అవినీతి ఆరోపణలు చేసి, అనంతరం బీజేపీలో చేరారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కపిల్ మిశ్రా.. గతంలో వివాదాస్పద హిందుత్వ వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు.

**పంకజ్ కుమార్ సింగ్:** వృత్తిరీత్యా డెంటిస్ట్ అయిన పంకజ్ కుమార్ సింగ్.. ఢిల్లీలో ఠాకూర్లు, పూర్వాంచల్ ప్రాంతానికి ప్రతినిధిగా ఉన్నారు. అగ్రవర్ణాలకు ప్రతినిధిగా ఆయనకు ఢిల్లీ కేబినెట్‌లో చోటు దక్కింది.



# విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు

**మొదటిపేజీ తరువాయి**

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి మాట్లాడారు. రాష్ట్రాలు వారి ప్రజలకు, వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను, వ్యవస్థలను నిర్మించుకుంటాయని, ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి పోలిక ఉండదని భట్టి పేర్కొన్నారు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రము అందించలేదన్నారు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనప్పుడు కేంద్రం తప్పక వినాలని.. రాష్ట్రాలు కేవలం పరిపాలన విభాగాలుగా మాత్రమే కాదు అవి ఈ దేశ పురోగతికి జీవనాడి వంటివి అన్నారు. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి, అక్కడ యువత ఆకాంక్షలు, అధిగ మించాల్సిన ప్రత్యేక సవాళ్లు ఆ రాష్ట్రాలకే తెలుస్తాయని భట్టి స్పష్టం చేశారు. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేమని, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాల్సిన అవశ్యకత ఉందన్నారు. సహకారం అంటే బలవంతం కాదు సంప్రదింపులు అని అర్థమని.. కేంద్రం నిజంగా సహకార సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే దీనిపై చర్చించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వనులు ఎంత దూరమైనా చేరుతాయన్నది చరిత్ర మనకు చెబుతుందని వివరించారు. విద్య అంటే మనసులను తెరవడానికి మార్గం, తలుపులు మూసి వేయడానికి కాదని.. స్వయం ప్రతిపత్తి, సుపరిపాలన ద్వారాలు మనకు మాత్రమే కాదు రాబోయే తరాలకు కూడా తెరిచి ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని భట్టి తెలిపారు.

మీరు బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు అన్న తరహాలో యూజీసీ కొత్త నిబంధనలు ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ విద్య సమ్మేళనానికి సీఎం రేవంత్ రెడ్డి రాలేకపోయినప్పటికీ రాష్ట్రాలు తమ సొంత విద్య భవిష్యత్తును రూపొందించుకోవడంలో స్వయం ప్రతిపత్తి కోసం బలమైన వాదన వినిపించేందుకు నన్ను పంపారని డిప్యూటీ సీఎం తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతో పాటు నిర్వహించాలని మాత్రమే కేంద్రం భావిస్తు వైస్ ఛాన్సలర్ ల నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు కీలకమైన నిర్ణయాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగిస్తున్నారని వివరించారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయని అన్నారు.

భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు కలిసి నిజమైన సమాఖ్య ఆత్మకు రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదుపరి సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని తద్వారా రాష్ట్రాల తరఫున కార్యాచరణ ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత దేశ ప్రజాస్వామిక లక్షణమే వైవిద్యం అని.. ఈ ప్రాథమిక లక్షణాన్ని దెబ్బతీయకూడదని అన్నారు. సరైన మార్గాన్ని ఎంచుకునే అవకాశం రాష్ట్రాలకు ఉందని, సరైన నిర్ణయం తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భట్టి స్పష్టం చేశారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడం మూలంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. బ్రూకింగ్స్ నివేదిక ప్రకారం భారతదేశంలోని ప్రతి ఉన్నత విద్యాసంస్థలు సగటున 690 మంది విద్యార్థులే ఉంటారని.. అయితే చైనాలో ఇది 16,000 గా ఉందని తెలిపారు. మూడు వేల మంది విద్యార్థుల నమోదు కనిష్ట ప్రామాణికంగా పెడితే అనేక ఉన్నత విద్యాసంస్థలు మంచి ర్యాంకింగ్, ఫండింగ్ పొందే అవకాశాలు కోల్పోతాయి అన్నారు. ఈ విధానం పెద్ద కార్పొరేట్ మరియు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తుంది కానీ సంక్షేమ లక్ష్యంతో పని చేసే విద్య సంస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు పరీక్షలు నిర్వహించేందుకు పెద్ద సంఖ్యలో మౌలిక సదుపాయాల కల్పన అదనపు బోధన సిబ్బందిని నియమించాల్సి ఉంటుంది అన్నారు. దీనిని అమలు చేయాలంటే రాష్ట్రాలకు భారీగా ఆర్థిక వనరులు కేటాయించాలి అన్నారు.

ఉన్నత విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున కేంద్రం రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలి అన్నారు. విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కేంద్రం గౌరవించాలని తెలిపారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి పై అత్యున్నత న్యాయస్థానం రాజస్థాన్ వర్సెస్ భారతీయ యూనియన్ కేసులో 'భారతదేశం ఒక సమాఖ్య రాజ్యాంగ ఉందని' పేర్కొన్న అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో 'సమాఖ్య వ్యవస్థ భారత రాజ్యాంగంలోని ప్రామాణిక లక్షణం' అని పేర్కొన్న సందర్భాన్ని డిప్యూటీ సీఎం సమ్మేళనంలో ఉదహరించారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎం వివరించారు. దీంతోపాటు సహకార సమాఖ్య వ్యవస్థ, యూజీసీ తాజా నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపిస్తున్నట్టు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని నిర్మిస్తున్నామని, పాఠశాల మొదలుపెడితే విశ్వవిద్యాలయం వరకు ప్రాధాన్యత క్రమంలో ఉపాధ్యాయుల భర్తీ చేపట్టినట్టు తెలిపారు.

సాంకేతిక కోర్సుల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, విద్యా రంగంలో డిజిటల్ తెలంగాణ కు ప్రోత్సాహం కల్పిస్తున్నామని, ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు బోర్డు పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లో నిరంతరం అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ సంస్థల ప్రభావాన్ని నిరూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ నిరంతర విద్యా ప్రగతితో రాష్ట్రంలో విద్యార్థుల నమోదు నిష్పత్తి 40 శాతానికి పెరిగిందని, జాతీయ సగటు చూస్తే 28.4% గా ఉందని తెలిపారు. సమ్మేళనంలో కేరళ సీఎం. పినరయీ విజయన్, కేరళ ఉన్నత విద్య శాఖ మంత్రి ఆర్. బిందు, కర్ణాటక మంత్రి ఎం.సీ. సుధాకర్ అవారే, తమిళనాడు నుంచి తిరు గోవి చేజియాన్, పంజాబ్ నుండి సర్దార్ హరోజ్ సింగ్ తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.




# ప్రాజెక్టులతో నీళ్లు రాలేదు కానీ.. వాళ్ల జేబులు నిండాయి

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ పాలకులు పూర్తి వైఫల్యం చెందారని, రాష్ట్రానికి రావాల్సిన నది జలాల వాట కోసం కేంద్రంతో పోరాడకుండా తెలంగాణకు అన్యాయం చేశారని ఉత్తమ్ ధ్వజమెత్తారు. గత పాలకుల అసమర్థత కారణంగా తెలంగాణకు కృష్ణా జలాల కేటాయింపులు 299 టీఎంసీలు ఉంటే కేవలం 180 టీఎంసీలు మాత్రమే వాడగలిగారని తెలిపారు. పాలమూరు రంగా రెడ్డి, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులను పూర్తి చేయలేదన్నారు. ఏపీ పునర్విభజన చట్టంలో సాగునీటి కేటాయింపుల్లో తెలంగాణకు జరిగిన అన్యాయన్ని సరి చేయలేదని విమర్శించారు. కేసీఆర్, హరీష్ రావు పలు మార్లు జరిగిన సమావేశాల్లో తెలంగాణకు అన్యాయం జరిగేలా వ్యవహరించారని, పదేండ్ల పాటు అధికారంలో ఉండి.. టెలిమెట్రిక్ ఏర్పాటు చేయలేక పోయారని..ఏపీ జల దోపిడీకి సహకరించారని విమర్శించారు. తెలంగాణకు పదేండ్ల పాటు కృష్ణా జలాల్లో అన్యాయం జరిగేలా వారు నిర్ణయం తీసుకున్నారని...జీవో 203 తో ప్రతీ రోజు 3 టీఎంసీలు తరలించేలా జగన్ చేసిన ప్రయత్నాలకు సహకరించారని బీఆర్ఎస్ పాలకులపై ఉత్తమ్ మండిపడ్డారు. ఆఖరికి ఆపెక్స్ కౌన్సిల్ మీటింగ్ ను కూడా.. ఏపీకి సహకరించేలా వ్యవహరించారని, రాయలసీమ లిఫ్ట్ పనుల కోసం ఆపెక్స్ కౌన్సిల్ మీటింగ్ ను వాయిదా వేశారని ఆరోపించారు. జగన్ తో విందు వినోదాలు చేసుకొని.. తెలంగాణకు కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. పదేండ్ల కాలంలో నీటి కేటాయింపులు సాధించలేదని, నీటి కేటాయింపుల పొరపాట్లను మేము వచ్చాకే సరి చేస్తున్నామని ఉత్తమ్ వెల్లడించారు.కృష్ణా జలాల కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం జరగొద్దని తాజాగా జాతీయ నీటి పారుదల శాఖ మంత్రుల సదస్సులో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కు వివరించామని వెల్లడించారు. ప్రాజెక్టుల్లో కమీషన్ కోసం 12 శాతం వడ్డీకి బీఆర్ఎస్ పాలకులు రుణాలు తెచ్చారని.. ప్రాజెక్టుల రుణాలను నెగోషియేట్ చేసి 7 శాతానికి తగ్గించామని ఉత్తమ్ తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ రిపేర్లను కూడా మేమే ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ కూలితే.. స్వయంగా ఎన్డీఎస్ఏరంగంలోకి దిగి విచారణ చేపట్టిందని, బేసిక్ విచారణలోనే.. ప్రాజెక్టు డిజైన్ తప్పు ఉందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసిందన్నారు. నీళ్లు నింపవద్దని స్వయంగా ఎన్డీఎస్ఏ లిఖిత పూర్వకంగా లేఖ రాసిందని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను, పాలమూరు రంగారెడ్డి పనులను పూర్తి చేస్తామని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించాం

**మొదటిపేజీ తరువాయి**

నేతలు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక, వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని అన్నారు. తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా? అని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చలో ప్రజలకు తెలిసేలా మాట్లాడుకుందామని అన్నారు. ప్రధాని హోదాకు గౌరవం ఇవ్వకుండా అవాకులు పేలడం సరికాదని సీరియస్ అయ్యారు. గత ఏడాదితో పోలిస్తే 10 శాతం నిధులు పెరిగాయని అన్నారు. దేశానికి సంబంధించిన బడ్జెట్‌లో ఒక రాష్ట్రం పేరు లేనంత మాత్రాన ఆ రాష్ట్రానికి నిధులివ్వలేదని సరికాదని అన్నారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే అని అన్నారు. ఏపీతో కుమ్మక్కై తెలంగాణకు అన్యాయం చేసిన మొట్టమొదటి ద్రోహి కేసీఆర్(KCR) అని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు కట్టకుండా జాప్యం చేసింది కూడా ఆ రెండు పార్టీలే అని.. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని మొదట వేలెత్తి చూపింది తామే అని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ చీకటి మిత్రులు.. కాళేశ్వరం, డ్రగ్స్ కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ రేస్ కేసులు ఏమైపోయాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీకి పోయి కేసీఆర్ కాంప్రమైజ్ అయ్యారని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకోవాలని కాంగ్రెస్‌తో కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాడని అన్నారు.

లోపాయికారీ ఒప్పందంలో భాగంగానే కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేసీఆర్ అభ్యర్థులను నిలబెట్టలేదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి.. అందులో 10 శాతం ముస్లింలకు కేటాయిస్తే ఏం న్యాయం చేసినట్లు అని అడిగారు. దీనిపై సీఎం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కులగుణన తప్పుల తడక అని అన్నారు. 3.95 కోట్ల ఆధార్ కార్డులుంటే.. జనాభా 3.7 కోట్లు ఎట్లా ఉంటారని ప్రశ్నించారు. 6 గ్యారంటీలే ప్రధానాస్త్రాలుగా కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు మేం పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు.

# హైడ్రాపై హైకోర్టు మరోసారి సీరియస్

**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రాపై హైకోర్టు మరోసారి సీరియస్ అయింది. సెలవు దినాల్లో కూల్చివేతలు చట్టవిరుద్ధమని చెప్పినా నిబంధనలు పాటించరా అని, న్యాయస్థానం ఆదేశాలంటే లెక్కలేకుండా వ్యవహరిస్తారా అంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కూల్చివేతలపై దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ సందర్భంగా జస్టిస్ కే. లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. మీ ఇష్టానుసారం ప్రవర్తిస్తామంటే కుదరదని, న్యాయస్థానం ఆదేశాలంటే ఎంటో తెలిసేలా చేస్తాం అంటూ హైకోర్టు ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. గత విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాలతో హై కోర్టుకు హాజరైన హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ పైనధర్మాసనం మండిపడింది. పోలీస్ శాఖను నుంచి డిప్యూటేషన్‌పై వచ్చినంత మాత్రాన అక్కడ వ్యవహరించినట్లు ఇక్కడ ఉంటామంటే కుదరదు అని మందలించారు. మరోసారి ఇలాగే జరిగితే మీపై చర్యలకు డీజీపీకి ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆక్రమణల స్వాధీనానికి, అక్రమ భవనాల కూల్చివేతకు మేం వ్యతిరేకం కాదని హైకోర్టు తెలిపింది. చట్టపరంగా నడుచుకోవాలని సూచించారు. ఇష్టం వచ్చినట్లు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విచారణను వాయిదా వేశారు.

### న్యాయపరంగా కొట్లాడాలి కానీ..

# చంపేస్తారా?



**విశ్వంభర, హైదరాబాద్:** మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి హత్యకు గురైన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (అన్నారు. ఆయన్ను క్రూరంగా చంపేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డే చంపించినట్లు మృతుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారని చెప్పారు. న్యాయపరంగా కొట్లాడాలి కానీ.. చంపేస్తారా? అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. ''కేసీఆర్ , ఆయన కుటుంబం తెలంగాణను దోచుకుంది. వారి అక్రమాలను బయటపెడితే చంపేస్తారా? కేసీఆర్‌పై న్యాయపోరాటం చేస్తున్న చక్రధర్‌గౌడ్‌కు రక్షణ కల్పిస్తాం. రూ.కోట్లు పోతే సంపాదించుకోవచ్చు.. ప్రాణాలు పోతే తిరిగి వస్తాయా? కేసీఆర్ నుంచి ప్రాణభయం ఉన్నవారు ప్రభుత్వాన్ని సంప్రదించాలి. కాళేశ్వరం ప్రాజెక్టు దోపిడీపై రాజలింగమూర్తి పోరాడారు. ఆయన హత్య ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తాం'' అని కోమటిరెడ్డి చెప్పారు.

# మరోసారి కాళేశ్వరం విచారణ కమిషన్ గడువు పొడిగింపు

**విశ్వంభర, హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డ్యామేజీలపై విచారిస్తున్న కమిషన్ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ దీనిపై విచారిస్తుంది. గతేడాది మార్చిలో ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏప్రిల్ నుంచి విచారణ ప్రారంభమైంది. ఇప్పటివరకు ఉన్న గడువు ఈ నెలాఖరు వరకు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 30వ తేదీ వరకూ గడువు పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఇప్పటికే ఈ కమిషన్ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతోపాటు చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈలను క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. నీటిపారుదల శాఖ కార్యదర్శులు, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను పూర్తిస్థాయిలో విచారించి.. బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారు? ఎవరు చెబితే వాటిని అమలు చేశారు? అనే అంశాలపై సాక్ష్యాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. కాగా, చంద్రఘోష్ ఈ నెల 23న తదుపరి విచారణ నిమిత్తం హైదరాబాద్ వస్తున్నారు. కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగనుంది. అయితే, ఈసారి గత ప్రభుత్వ పెద్దలను కూడా విచారణకు పిలిచే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది.

# రూ.లక్ష లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన ఎస్సీ సహకార సంస్థ జనరల్ మేనేజర్

**మొదటిపేజీ తరువాయి**

చెల్లించడానికి ఆనంద్ కుమార్ రూ.1.33 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో గుత్తేదారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రూ.లక్ష లంచం ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఆనంద్ కుమార్‌ను అరెస్టు చేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

## ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛను కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజధాని నగరంలో న్యూడెమోక్రసీ కవాతు

**విశ్వంభర, హైదరాబాద్** : రేవంత్ సర్కార్ గత 15 నెలలుగా సాగిస్తున్న పాలనలో తాము ఇచ్చిన 6 గ్యారంటీలను, ఏడో గ్యారెంటీగా ఉన్న ప్రజాస్వామిక పాలన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ న్యూ డెమోక్రసీ గురువారం హైదరాబాద్ మహానగరంలో వేలాది మంది ప్రజలతో ప్రజాప్రదర్శన నిర్వహించింది. సుందర విజ్ఞాన కేంద్రం నుంచి బయలుదేరిన ఈ ప్రజా ప్రదర్శన ఇందిరాపార్క్ వద్ద ప్రజా మహా ధర్నాగా మారింది. ప్రదర్శనలో ఇందిరా పార్కులో జరిగిన ప్రజా మహాధర్నాలో వేలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి పాల్గొన్నారు. అరుణోదయ కళారూపాలు సభికులను ఆకర్షించాయి. ఈ ధర్నాను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జేవీ చలపతిరావు ప్రారంభించగా, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు ముఖ్య వక్తగా మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ వెంటనే తాను ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాదిమంది ప్రజలు పక్కా ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. 15 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ వైఫల్యం చెందిందన్నారు. రైతు భరోసా రైతు బీమా రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో రేవంత్ సర్కార్ పై అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన అసంతృప్తిలో ఉన్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిర్దిష్టమైన కార్యచరణను ప్రజల ముందు ఉంచాలన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు చేసుకున్నాక మళ్లీ మీ సేవలో దరఖాస్తులు తీసుకోవలసిన అవసరం ఎందుకొస్తుందన్నారు. దరఖాస్తుల ప్రవాసనం వల్ల పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఏడవ గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పాలన అమలు జరగడం లేదని దీనికి ఎన్కౌంటర్లు కుట్ర కేసులే నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య పాలన అమలు చేయకపోగా లగచర్ల గిరిజన రైతంగంపై అక్రమ కేసులు పెట్టి జైలలో నిర్బంధించిందన్నారు. కార్మికుల వేతనాలు పెంచాలని బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని లేకుంటే మరోసారి తెలంగాణలో మిడిల్ ఉద్యమం ముందుకు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు, కే గోవర్ధన్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వీ కోటేశ్వరరావు, పీఓడబ్ల్యూ జాతీయ నాయకులు గాదె ఝాన్సీ వి సంధ్య, ఐఎఫ్‌టీయూ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, AIKMS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, IFTU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, PDSU జాతీయ నాయకులు P. మహేష్ తదితరులు పాల్గొన్నారు.























## పోరాడి సాధించుకున్న హక్కులను

# హరిస్తున్న పాలకులు

**- భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్**





**విశ్వంభర, హైదరాబాద్** : స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు హరిస్తున్నారని భగత్ సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ అన్నారు. బాగ్లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పూర్వ విప్లవ విద్యార్థులు 50 ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలోని బిజెపి పాలనలో ప్రజలకు మేలు జరగదని,దోపిడీ హింస దౌర్జన్యాలు పెరుగుతున్నాయన్నారు. ఇవి పోవాలంటే సమాజంలో విప్లవం రావాల్సిన అవసరం ఉందని, ఇవన్నీ దూరం కావాలంటే ఐక్య ఉద్యమాలు కూడా అవసరమన్నారు. 1920లో దేశంలో ఎటువంటి ఆర్థిక సంక్షోభం ఉండేదో ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొందని, నాడు భగత్ సింగ్ విప్లవోద్యమాలను నిర్మించి దేశాన్ని సమర్థం చేశారన్నారు. అలాగే రాడికల్ స్టూడెంట్స్ కూడా ఉద్యమాలు నిర్మించి ప్రజలను జాగ్రత్తగా చేశారన్నారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో పోరాడి సాధించుకున్న హక్కులను కూడా నేటి పాలకులు అరిస్తున్నారని, ప్రజల మౌలిక హక్కులకు కూడా కాల రాస్తున్నారన్నారు. . బ్రిడ్స్ పాలకులను ఎదిరించడానికి భారతదేశంలో గద్దర్ పార్టీ పుడితే నేడి సమాజాన్ని మార్పు కోసం రాడికల్ విద్యార్థులు పోరాడారాణి జగ్మోహన్ సింగ్ అన్నారు.

పాలకులు ఇప్పుడు నేరుగానే ప్రజలపై యుద్ధం చేస్తున్నారని అంటున్నారన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత సంక్షోభ కాలంలో మనుషులు మిగలడమే ఒక సవాలుగా మారిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో 70, 80ల కాలం నాటి విద్యార్థి పోరాటాలు సమాజానికి మార్గదర్శకం కావాలని అన్నారు. విద్యార్థులందరికీ చైతన్య దీపికగా ఉన్నటువంటి వరవరరావు ఈరోజు జైలు నిబంధనలో ఉన్నారని ఆర్ ఎస్ యు ప్రారంభంలో ఒకరైన శివారెడ్డి అన్నారు. భారత విప్లవోద్యమంలో వస్తున్న నేపథ్యంలో తెలంగాణలో నిర్మించిన పోరాటమే విప్లవానికి బాటగా నిలుస్తుంది అన్నారు. విప్లవోద్యమ విజయానికి విప్లవ విద్యార్థి ఉద్యమం అవసరమన్నారు. దానికోసమే రాడికల్ విద్యార్థి సంఘం ఏర్పడిందన్నారు.

ప్రపంచీకరణ తర్వాత జాతీయ రాజ్యాలు నశించిపోయాయని డాక్టర్ గోపీనాథ్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలన్నీ ప్రపంచ కాబూలీవాలాలనీ వ్యాఖ్యానించారు. 780ల కాలంలో విద్యార్థులు ఉద్యమాల్లోకి వచ్చేవాళ్ళు నేడు ఆ పరిస్థితి లేదు అన్నారు. హాస్యం ఒకటే అయినప్పుడు పార్టీలన్నీ ఏకం కావాలని అన్నారు. సమాజ మార్పు కోసం కోరే వాళ్లంతా ఏకతాటి పైకి రావాలని అన్నారు. 70 ఏళ్ల కాలంలో విశ్వవిద్యాలయాలన్నీ విప్లవ కేంద్రాలుగా ఉన్నాయని ఒకప్పటి పిడిఎస్ యు నాయకుడు ప్రదీప్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు ఎలాంటి కార్యక్రమాలు చేయడం లేదు. అన్ని విలువలపై ముప్పేట దాడి జరుగుతున్న సందర్భంలో అందరూ ఐక్యంగా ఉద్యమాలు నిర్మించి ఫాసిజాన్ని ఓడించాలన్నారు. 70, 80 కాలం నాటి విద్యార్థి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు వాటిని ముందుకు తీసుకుపోవాలని సూరపనేని జనార్ధన్ సోదరుడు మోహన్ రావు అన్నారు.

ఆర్ఎస్యు విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికే నేను మార్క్సిజాన్ని చదువుకున్నానని ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే అన్నారు. 80వ దశకంలో తరగతి గదిలో విద్యార్థులకు ప్రొఫెసర్లకు మధ్య చర్చ జరిగేదని ఇప్పుడు అలాంటి వాతావరణం లేదని అన్నారు. నాటి విద్యార్థులు విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు నిరంతరం కృషి చేసేవారు అన్నారు. నేడు ఆ పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదన్నారు. విలువలు మృగ్యమైన ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలను నిలబెట్టడమే ఎలా అనేది మన ముందున్న ప్రశ్న అని అన్నారు.

# బిజెపి పాలనలో ప్రజలకు మేలు జరగదు

- దోపిడీ, హింస, దౌర్జన్యాలు పెరుగుతున్నాయి
- ఇవి పోవాలంటే సమాజంలో విప్లవం రావాలి
- ఇవన్నీ దూరం కావాలంటే ఐక్య ఉద్యమాలు అవసరం
- 50 ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానంపై రెండు రోజుల సదస్సు
- మొదటి రోజు సదస్సులో మాట్లాడిన పలువురు వక్తలు



**విశ్వంభర, హైదరాబాద్:** బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పూర్వ విప్లవ విద్యార్థులు 50 ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం పై ఫిబ్రవరి 20, 21 తేదీల్లో సదస్సు నిర్వహించడం జరుగుతోంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జగన్ పాల్గొని ప్రసంగించారు. ఇప్పుడు ఈ దేశంలోని బిజెపి పాలనలో ప్రజలకు మేలు జరగదు. దోపిడీ హింస దౌర్జన్యాలు పెరుగుతున్నాయి. ఇవి పోవాలంటే సమాజంలో విప్లవం రావాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ దూరం కావాలంటే ఐక్య ఉద్యమాలు అవసరం. 1920లో దేశంలో ఎటువంటి ఆర్థిక సంక్షోభం ఉండేదో ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొంది. నాడు భగత్ సింగ్ విప్లవోద్యమాలను నిర్మించి దేశాన్ని సమర్థం



చేశారు. అలాగే రాడికల్ స్టూడెంట్స్ కూడా ఉద్యమాలు నిర్మించి ప్రజలను జాగ్రత్తగా చేశారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో పోరాడి సాధించుకున్న హక్కులను కూడా నేటి పాలకులు అరిస్తున్నారు. ప్రజల మౌలిక హక్కులకు కూడా కాలరాస్తున్నారు. బ్రిడ్స్ పాలకులను ఎదిరించడానికి భారతదేశంలో గద్దర్ పార్టీ పుడితే నేడి సమాజాన్ని మార్పు కోసం రాడికల్ విద్యార్థులు పోరాడారాణి జగన్ సింగ్ అన్నారు.

పాలకులు ఇప్పుడు నేరుగానే ప్రజలపై యుద్ధం చేస్తున్నారని అంటున్నారు ప్రొఫెసర్ హరగోపాల్. ప్రస్తుత సంక్షోభ కాలంలో మనుషులు మిగలడమే ఒక సవాలుగా మారిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో 70, 80ల కాలం నాటి విద్యార్థి పోరాటాలు సమాజానికి మార్గదర్శకం కావాలని అన్నారు.

విద్యార్థులందరికీ చైతన్య దీపికగా ఉన్నటువంటి వరవరరావు ఈరోజు జైలు నిబంధనలో ఉన్నారని ఆర్ ఎస్ యు ప్రారంభంలో ఒకరైన శివారెడ్డి అన్నారు. భారత విప్లవోద్యమంలో వస్తున్న నేపథ్యంలో తెలంగాణలో నిర్మించిన పోరాటమే విప్లవానికి బాటగా నిలుస్తుంది అన్నారు. విప్లవోద్యమ విజయానికి విప్లవ విద్యార్థి ఉద్యమం అవసరమన్నారు. దానికోసమే రాడికల్ విద్యార్థి సంఘం ఏర్పడిందన్నారు.

ప్రపంచీకరణ తర్వాత జాతీయ రాజ్యాలు నశించిపోయాయని డాక్టర్ గోపీనాథ్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలన్నీ ప్రపంచ కాబూలీవాలాలనీ వ్యాఖ్యానించారు. 780ల కాలంలో విద్యార్థులు ఉద్యమాల్లోకి వచ్చేవాళ్ళు నేడు ఆ పరిస్థితి లేదు అన్నారు. హాస్యం ఒకటే అయినప్పుడు పార్టీలన్నీ ఏకం కావాలని అన్నారు. సమాజ మార్పు కోసం కోరే వాళ్లంతా ఏకతాటి పైకి రావాలని అన్నారు. 70 ఏళ్ల కాలంలో విశ్వవిద్యాలయాలన్నీ విప్లవ కేంద్రాలుగా ఉన్నాయని ఒకప్పటి పిడిఎస్ యు నాయకుడు ప్రదీప్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు ఎలాంటి కార్యక్రమాలు చేయడం లేదు. అన్ని విలువలపై ముప్పేట దాడి జరుగుతున్న సందర్భంలో అందరూ ఐక్యంగా ఉద్యమాలు నిర్మించి ఫాసిజాన్ని ఓడించాలన్నారు.

70, 80 కాలం నాటి విద్యార్థి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు వాటిని ముందుకు తీసుకుపోవాలని సూరపనేని జనార్ధన్ సోదరుడు మోహన్ రావు అన్నారు.


ఆర్ఎస్యు విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికే నేను మార్క్సిజాన్ని చదువుకున్నానని ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే అన్నారు. 80వ దశకంలో తరగతి గదిలో విద్యార్థులకు ప్రొఫెసర్లకు మధ్య చర్చ జరిగేదని ఇప్పుడు అలాంటి వాతావరణం లేదని అన్నారు. నాటి విద్యార్థులు విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు నిరంతరం కృషి చేసేవారు అన్నారు. నేడు ఆ పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదన్నారు. విలువలు మృగ్యమైన ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలను నిలబెట్టడమే ఎలా అనేది మన ముందున్న ప్రశ్న అని అన్నారు.

# 'మన మన్యంకొండ' వీడియోను ఆవిష్కరించిన మంత్రి సురేఖ

## రాష్ట్రంలోని ఆలయాల విశిష్టత వీడియో తీసిన శ్రీధర్‌ను అభినందించిన మంత్రి

**విశ్వంభర, హైదరాబాద్** : మహబూబ్ నగర్ జిల్లాలో కొలువై ఉన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి జాతర విశిష్టత, ప్రశస్త్యత గురించి ప్రత్యేకంగా రూపకల్పన చేసిన వీడియోను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ఆవిష్కరించారు. ప్రముఖ దర్శకులు , గద్దర్ అవార్డ్స్ కమిటీ సభ్యుడు, ఉత్తమ దర్శకుడు నంది అవార్డు గ్రహీత అల్లాణి శ్రీధర్ రచన దర్శకత్వంలో, ఫిల్మ్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై సాయి తేజ నిర్మించిన వీడియో చిత్రం 'మన మన్యంకొండ' వీడియోను మంత్రి తన పేషీలో విడుదల చేశారు. "మహిమగల మన్యం, దర్శిస్తేనే పుణ్యం " అని తెలుగు ప్రజలు విశ్వసించే మన్యంకొండ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న ఈ శుభ సందర్భంగా ఈ వీడియో చిత్రం ఆవిష్కరణ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వైభవంగా జరిగింది. మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నెన్నో అద్భుతమైన ఆలయాలు ఉన్నాయని, వాటి వైభవోపేతమైన చరిత్రను, స్థల పురాణాన్ని, ప్రజల విశ్వాసాలను అందరికీ చేరేలాగా ప్రచారం జరగాలని అందుకు ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి చెప్పారు. సమాజం ఉత్తమ విలువలతో ముందుకు సాగాలంటే, ధార్మిక చింతన కలిగించే ఇటువంటి చిత్రాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని ఆమె ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా దేవాదాయ శాఖ మన తెలంగాణ ఆలయాల అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకు ఆలయాల సందర్శనకు పెరుగుతున్న జన సందోహమే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఎంతో బిజీగా ఉన్నా ఈ వీడియో ఆవిష్కరణకి సమయం ఇచ్చి ప్రోత్సహించినందుకు తమ యూనిట్ తరపున దర్శకుడు అల్లాణి శ్రీధర్ ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. కాగా, దేవాలయాలపై ఎంతో శ్రమకోర్చి వీడియో తీసిని శ్రీధర్ ను మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా అభినందించి శాలువా కప్పి సన్మానించారు.





సుదర్శన లక్ష్మీనారసింహ దివ్య స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక మహోత్సవానికి జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించిన మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు.

- విశ్వంభర, హైదరాబాద్



# నూతనంగా ఎన్నికైన సభ్యులకు సన్మానం

**విశ్వంభర, కొంపల్లి** : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ విభాగంలో నూతనంగా ఎన్నికైన పలువురు కుత్బుల్లాపూర్ నియోజిక వర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.మేడ్చల్ జిల్లా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఎనుకోబడిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి కర్కల ఉపేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ లేబర్ సెల్ అధ్యక్షులు కావాలి గోపాల్ ముదిరాజ్.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డితో కలిసి ముందుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి అనంతరం ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి.తెలంగాణ విద్యాశాఖ బోర్డు మెంబర్ కందాడి జోష్నాశివారెడ్డి.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలు నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం నాడు టి పి సి సి.సెల్ చైర్మన్ రాంభాగ్ ప్రకాష్ గౌడ్.నియామక పాత్రలను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుంది అని చెప్పడానికి ఇది నిదర్శనం అని కొనియాడారు.రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు మరింతగా కష్టపడి స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీ.పలు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ప్రతి గ్రామాల్లో పట్టణాల్లో ఎగిరేలా చూడాలని పిలుపునిచ్చారు.నాటి నుండి నేటి వరకు కర్కల ఉపేందర్ రెడ్డి , కావలి గోపాల్ ముదిరాజ్ లు పార్టీ కోసం శ్రమించారని ప్రతి ఒక్క కార్యకర్త మరింతగా కష్టపడుతున్నారని కష్టపడినా ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ,మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్,మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి,కావాలి నవీన్ ముదిరాజ్.తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ భాషను కాపాడుకుందాం



- విదేశీయులచే ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని కీర్తించబడిన భాష తెలుగు భాష
- నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

సుమారు రెండు వేల యేండ్లకు పూర్వమే మూల ద్రావిడ భాషనుండి క్రమేణా స్వతంత్ర భాషగా ఎదిగి విలసిల్లుతున్న ప్రాచీన భాష తెలుగు. త్రిలింగ దేశంలో(శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం మధ్య ప్రాంతం) మాట్లాడే భాష తెలుగు. అనాదిగా రాజ సన్మానాలందుకొన్న భాష. విదేశీయులచే ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని కీర్తించబడిన భాష. సుందర తెలుంగు అని తమిళ సోదరులతో కొనియాడ బడిన భాష. ఎంతో ఘన చరిత్ర గలిగిన మన భాష ఇప్పుడు అంపశయ్య పై ఉందనే కొందరు భాషాభిమానుల ఆందోళనలో కొంతైనా నిజం లేకపోలేదు. ఈ నేపథ్యంలో భాషల ఉనికి, వికాసం, భాషాభివృద్ధిలో సమాజం,పాలకుల పాత్రలను పునరావలోకనం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

భాష భావ వాహకం. భావ గ్రహణానికి, భావ వ్యక్తీకరణకు మానవుడు ఏర్పరచుకొన్న వాగ్రూప సంకేతాలే భాష. ఈ సంకేతాలు ప్రాంతాల దూరం పెరిగిన కొద్దీ మారినవి. వేరు వేరు భాషలుగా ఎదిగినాయి. ఇది భాష పుట్టుక నేపథ్యం. నేడు శాస్త్ర సాంకేతికత పెరిగింది. ప్రపంచమే కుగ్రామమైంది. ఈతరుణంలో ప్రపంచంలోని అనేక భాషలు ఒక కుదుపుకు లోనైనాయని చెప్పవచ్చు. ఒక భాష ప్రభావం మరొక భాషపై పడింది. దీని వలన కొంత మేలుతో పాటు కీడు కూడా జరిగిందని చెప్పక తప్పదు. ఆ క్రమంలో తెలుగు భాషకు ఒనగూరిన ప్రయోజనము, నష్టమూ సమీక్షించుకోవాలి. తెలుగు పై ఆంగ్ల భాష ప్రభావం వలన అనేక నూతన ప్రక్రియలు పురుడు పోసుకున్నాయి. కథ, నవల, ప్రహసనం, నాటిక ఇత్యాది ప్రక్రియలు పాశ్చాత్య భాషల ప్రభావంతోనే వేళ్లూనుకున్నాయి. అరబీ, ఫారసీ భాషల ప్రభావ ఫలితంగా గజల్, రుబాయి వంటి ప్రక్రియలు రూపుదిద్దుకున్నాయి. విదేశీ సాహిత్యం తెలుగులో అనేక సాహిత్య ఉద్యమాలకు కేంద్ర బిందువైంది. పాశ్చాత్య భాషల ప్రభావ ఫలితంగా తెలుగులో ప్రాచీన ప్రక్రియలైన పద్యం, ప్రబంధం, వంటి ప్రక్రియలు కొంత నిరాదరణకు గురైనాయి. ఆంగ్ల ప్రభావ ఫలితంగా నేడు.తెలుగు భాషకు ఎదురవుతున్న పెను సవాల్ ఏమిటంటే నేటి తరం పిల్లలు కనీసం ప్రాథమిక స్థాయి వరకైనా తెలుగు భాషను అభ్యసించడం లేదు. ఒకవేళ ఒక సబ్జెక్టుగా చదివినా మొక్కుబడి తంతుగా కొన సాగుతుంది. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే ఇంకో రెండు మూడు దశాబ్దాల అనంతరం తెలుగు భాష అంపశయ్య పై నిలువడం ఖాయం.

నేడు అనేక భాషలుఅంతర్థానమయ్యే స్థితిలో వున్నాయి. ఆంగ్లభాష పదఘట్టనలో ఇప్పటికే బక్కచిక్కిన మాతృభాషలెన్నో నలిగి కనుమరుగైపోయాయని ఇటీవలి యునెస్కో సర్వే తేల్చింది. ప్రపంచంలో సుమారు 230 భాషలు అంతరించాయి. ఇంకా 3 వేల భాషలు అంతరించే దశలో ఉన్నాయని యునెస్కో వెల్లడించింది. ఈ భాషల జాబితాలో తెలుగు భాష ఉందని యునెస్కో ప్రకటించింది. ఒక భాషను మాట్లాడే జనాభాలో ముప్పై శాతం మంది ఆ భాషను చదవకుండా, తల్లి భాషకు దూరమైతే ఆ భాష కాలక్రమంలో మృతభాషగా మారుతుందని యునెస్కో సూత్రీకరించి, తెలుగుకు ఆ పరిస్థితి రాబోతుందని ప్రకటించింది. ఇది తెలుగు భాషాభిమానులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు వారాలకు ఒక భాష కనుమరుగవుతున్నదనడం కలవరపాటు కలిగిస్తుంది. భారత్‌లో నలభైకి పైగా భాషలు, మాండలికాలు అదే ప్రమాదాన్ని ఎదుర్కోబోతున్నాయి. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన గదబ, నైకీ అనే గిరిజనతెగల భాషలున్నాయి. పదివేల మంది కంటే తక్కువగా మాట్లాడే భాషలు క్రమంగా కాలగర్భంలో కలిసి పోతాయని పరిశోధకులు చెబుతున్నారు. మనదేశంలో 780 భాషలకు పైగా ఉనికిలో ఉండగా, గత 50 ఏళ్లలోనే 220 భాషలు కనబడకుండా పోయాయి. దీనిని బట్టి భారతీయ భాషలు ఎంత వేగంగా అంతరించే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయన్నది స్పష్టమవుతోంది.

జనగణన డైరెక్టరేట్ నివేదిక ప్రకారం.. మనదేశంలో 22 షెడ్యూల్డ్ భాషలతో పాటు, లక్షకు పైగా మంది మాట్లాడే వంద నాన్–షెడ్యూల్డ్ భాషలున్నాయి. అయితే యునెస్కో రూపొందించిన కనుమరుగయ్యే ప్రమాదమున్న భాషలు, మాండలికాల జాబితాలో 40 భారతీయ భాషలున్నాయి. ఈ భాషలను పదివేల మంది కంటే తక్కువ మాట్లాడుతున్నారు. అందువల్ల ఈ భాషలు అంతరించే ప్రమాదముందని భాషావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మనుగడ కోసం పరభాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా ఫిబ్రవరి 21న నిర్వహిస్తున్న విషయం విదితమే.

ప్రపంచ భాషలలో 16వ స్థానం, భారత దేశంలో 3వ స్థానంలో ఉన్న తెలుగును కాపాడుకోవడం ప్రతి తెలుగువాడి బాధ్యత. దీనికి ప్రభుత్వాలూ కొంత మేర కృషి సల్పినాయని చెప్పవచ్చు. తెలుగు అకాడమీ , అధికార భాషా సంఘం , తెలుగు విశ్వ విద్యాలయం, సాహిత్య అకాడమీ, ఆంధ్ర సారస్వత పరిషత్ తదితర సంస్థల ద్వారా తెలుగు పరిరక్షణకై కొంత కృషి జరిగింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో నాలుగు, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత ఒకసారి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఇంకాజరగ వలసిన కృషి ఎంతో ఉంది.

తెలుగు భాష మనుగడకు నేడు ప్రమాదం ఏర్పడింది. అందువల్ల భాష పరిరక్షణకు ప్రభుత్వంతోపాటు పౌరసమాజం కూడా కృషి చేయాల్సిన అవసరముంది. భాష అంతరిస్తే దానితోపాటు సంస్కృతి, విలువలు, విజ్ఞానం కనుమరుగవుతాయి. ఆంగ్లభాషపై మోజుతో మాతృభాషలను నిర్లక్షం చేయవద్దు. పది వేల కంటే తక్కువ మంది మాట్లాడే భారతీయ భాషలపై దృష్టి కేంద్రీకరించి వాటి పురాతన గ్రంథాలను డిజిటలైజ్ చేయాలి. పెరుగుతున్న శాస్త్ర సాంకేతికతను భాషాభివృద్ధికి వినియోగించాలి. భాషల పరిరక్షణకు ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడమే కాదు వాటి అమలుకు కృషి జరగాలి.విధిగా అన్ని యాజమాన్య పాఠశాలలో ప్రాథమిక విద్య తెలుగులోనే కొనసాగేటట్టు చట్టం చేయాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక తెలుగు భాషోపాధ్యాయుడిని నియమించాలి. ఇంజనీరింగ్ ,మెడిసిన్ తదితర వృత్తి విద్యాకోర్సులను కూడా తెలుగులో అధ్యయనం చేసేలా ఆయా సిలబస్ తెలుగులోనికి అనువాదం జరగాలి. సంబంధిత పారిభాషికా పదజాలం తెలుగులో అభివృద్ధి పరచాలి. విద్యార్థులలో మాతృభాషపై మమకారం పెంచేలా, వారిలోని సృజనను వెలికి తీసేలా పాఠశాల స్థాయిలో నిపుణులతో కార్యశాలలు నిర్వహించాలి. మరీ ముఖ్యంగా మాతృభాషలో అభ్యసించిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలి.అంతే గాని ప్రపంచ సభలు చేసినంత మాత్రాన, సభలలో తెలుగు గొప్పదనాన్ని గురించి సుదీర్ఘ ఉపన్యాసాలు ఇచ్చినంత మాత్రాన తెలుగు పరిఢవిల్లుతుందనుకోవడం అత్యాశే అవుతుంది.



- సాగర్ల సత్తయ్య
7989117415

# బహుముఖ ప్రజ్ఞాశాలి

## డా. లింగనబోయిన లేఖానంద స్వామి







ఆయన అడుగుపెట్టిన చోట నవ్వులు విరబూస్తాయి. ఆయన గొంతెత్తితే కోయిలలు చిన్నబోతాయి. ఆయన నటనకు కళామతల్లి పరవశిస్తుంది. వేలాది శిష్యుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న డా. లింగనబోయిన లేఖానంద స్వామి బహుముఖ ప్రజ్ఞాశాలి. వీరు లింగనబోయిన ఆదెమ్మ, జగన్నాథం దంపతులకు 16 జనవరి 1957లో ప్రస్తుత సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ తాలూకా, అప్పన్నపేట గ్రామంలో జన్మించాడు. వారి తల్లిదండ్రులది ఆదర్శ వివాహం. తల్లి ఆదెమ్మ బాలవితంతువు. తండ్రి జగన్నాథం కన్నా వయసులో స్వల్పంగా పెద్దది. అయినప్పటికీ వారి నాన్నగారు ఆమెను ఆ రోజుల్లో వివాహం చేసుకోవడం పెద్ద సాహసమని లేఖానంద స్వామి చెప్పేవారు. చిన్నప్పుడే తల్లి దూరమైన లేఖానంద స్వామి తన తల్లి, తండ్రి ప్రేమ వివాహాన్ని "కుంకుడు ముండ" (బాల వితంతువును ఆ రోజుల్లో అలా పిలిచేవారు) అనే పేరుతో చక్కని కథను రాశారు.


లేఖానంద స్వామి నాన్నగారు జగన్నాథం ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఇద్దరు అన్నయ్యలు, అక్కయ్యలు తరువాత పుట్టిన లేఖానంద స్వామి విద్యార్థి దశలోనే కోదాడ ప్రభుత్వ కళాశాలలో ఎస్.ఎస్.యూ.ఐ. విద్యార్థి సంఘ నేతగా చురుగ్గా పనిచేశారు. చదువుకునే రోజుల్లో సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ ఆయన సహాధ్యాయి. లేఖానంద స్వామి వ్యక్తిగా సౌమ్యుడు. మృదుభాషి, స్నేహశీలి, ఆదర్శాలు, నిజాయితీ కలిగిన నిరాడంబరుడు. చదువు విషయంలో ఆయన చాలా మొండి మనిషి. ఉన్నత విద్యావంతుడు. నిరంతర పఠన, అధ్యయన శీలి. రిటైర్డ్ అయిన తరువాత ఎం.ఈ.డి., ఎం.ఎ. తెలుగు, ఎం.ఎ. సైకాలజీ పూర్తి చేశాడు. వృత్తిరీత్యా శ్రీ రాఘవేంద్ర బి.ఈడి కళాశాలలో ప్రిన్సిపాల్ గా, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మూడు దశాబ్దాలపాటు హిస్టరీ లెక్చరర్ గా సుదీర్ఘ సేవలందించాడు. ఆయన శిష్యులు ఎందఱో ఆయన ఉపన్యాస శైలికి, ఆయన చూపే ఆత్మీయతకు అభిమానులుగా ఉన్నారు. ఆయన బోధనకు నూటికి నూరుపాళ్ళు న్యాయం చేశారు. దానితో పాటుగా "పిచ్చకుంట్ల సామాజిక జీవనం" పై పరిశోధన అనదగిన శ్రమను చేసి, ఎం.ఫిల్. సిద్ధాంత గ్రంథం పూర్తి చేశారు. చరిత్ర పరిశోధనపై గల మమకారం, నాటకరంగంతో ఉన్న పేగు బంధం ఆయనను యాభై ఐదు సంవత్సరాల వయసులో "నల్లగొండ జిల్లా నాటక సమాజాలు-ఒక పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేసి, పి.హెచ్.డి. పట్టా పొందేలా చేసింది. ఈ గ్రంథం చాలా విలువైనది. తెలంగాణ నాటకరంగానికి మణిదీపం అనదగిన రేపాల వీరి సమీప గ్రామం. తెలంగాణ నాటక రంగానిది ఆంధ్రాప్రాంతంతో పోలిస్తే "సామాజిక రుగ్మతల పట్ల ప్రజలలో చైతన్యాన్ని రగల్చడమే కాదు, స్వేచ్ఛ, స్వాతంత్ర్య కాంక్షను రగిలించే భాద్యతను" కూడా ఎత్తుకుంది. ఈ పరిశోధన ద్వారా ఆ రోజుల్లో నిస్వార్థంగా ఆస్తులను అమ్ముకుని మరీ గ్రామగ్రామనికి తిరిగి ప్రజాచైతన్యం తేవడానికి కృషిచేసిన మహనీయులను వెలుగులోకి తెచ్చారు. స్వయంగా ఆయన చక్కని నటుడు. ఆయన తన తల్లిదండ్రుల పేరుమీద "లింగనబోయిన ఆదెమ్మ, జగన్నాథం సాంస్కృతిక, సామాజిక సంస్థ" నాటక సంస్థను ఏర్పాటు చేసి దానిద్వారా జాతీయ స్థాయిలో మైసూరు, చత్తీస్ ఘడ్ లాంటి ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇవ్వడమే కాదు అవార్డులను కూడా పొందడం జరిగింది. ప్రముఖ గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారుడు అంబటి వెంకన్న, రచయిత శీలం భద్రయ్య లాంటివారిని ఎందఱో ఈయన ద్వారా నాటక రంగానికి పరిచయం అయ్యారు. "కోమలి కళా సమితి" నల్లగొండ సంస్థ ఆయనకు మాతృసంస్థ. ఆ సంస్థ ఒకరకంగా ఆయన కుటుంబం. బక్కా పిచ్చయ్య, పోషం రఘుపతి, యం.యల్ రావు, ఎల్లయ్య, భాస్కర్, ప్రముఖ దర్శకుడు గోవాడ వెంకట్ ...తదితరులు ఎందఱో ఆయన ఆత్మ బంధువులు.

ఆయన నటించిన అనేక పౌరాణిక, సాంఘిక, జానపద,, చారిత్రాత్మక నాటికలు, నాటకాలలో ఆయన పాత్రకు జనం నీరాజనాలు పట్టారు. ఆయన నటించిన నాటకాలలో "మాయాబజార్( పౌరాణికం), శ్రీకృష్ణ రాయబారం( పౌరాణికం),, రామాంజనేయ యుద్ధం ( పౌరాణికం), భక్త ప్రహ్లాద( పౌరాణికం),నలదమయంతి( పౌరాణికం), ఉషా పరిణయం ( పౌరాణికం),సత్య హరిశ్చంద్ర ( పౌరాణికం), మృచ్ఛకటికం (చారిత్రాత్మకం), గౌడపురాణం (జానపదం), వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర ( జానపదం, చారిత్రాత్మకం), బాలనాగమ్మ నాటకం (జానపదం), లక్ష్మీ తిరుపతమ్మ తల్లి చరిత్ర(జానపదం), ఆత్మగీతం(సాంఘికం), ఓటున్న ప్రజలకు కోటి దండాలు (సాంఘికం), కన్నీటి కడలి(సాంఘికం), అహం బ్రహ్మ (సాంఘికం), సమాధి కడుతున్నాం చందాలివ్వండి( సాంఘికం), అసలు నేను (సాంఘికం), సరిహద్దు(సాంఘికం), హుష్ కాకి (సాంఘికం), శాంతి స్థాపనం(చారిత్రకం), కోహినూర్(సాంఘికం), నైవేద్యం (సాంఘికం), అన్నట్టు మనం మనుషులం కదూ! (సాంఘికం) వంటి నాటకాలు ఒక్కొక్కటి పదుల సంఖ్యలో జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, వివిధ నాటక పోటీలలో పాల్గొని ప్రదర్శించారు. వీరు నటించిన "ఆత్మగీతం" నాటికకు ఏడు నందులు లభించాయి. ఉత్తమ నటనకుగానూ "కోహినూర్" అనే నాటికకు 2006లో 'జాతీయ ఉత్తమనటుడు' అవార్డు, ఒరిస్సా రాష్ట్రం కటక్లో ప్రదర్శించిన "హుష్ కాకి" నాటికకు "నటభూషణ్" అవార్డు, "నైవేద్యం" అనే నాటికకు జాతీయ ఉత్తమ ప్రదర్శన జ్యూరీ అవార్డు లభించింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కోమలి కళా సమితి సభ్యుడుగా, ఉత్తమ నటుడుగా ఆయన అందుకున్న బహుమతులకు ఆయన ఇల్లు సరిపోదంటే అతిశయోక్తి కాదు. అది నేను కళ్ళారా చూసిన. "రెడ్ లిస్టు" అనే సినిమాలో నటించారు.

ఆయన అధ్యాపక వృత్తిని, ఒక కొడుకు, ఒక కూతురుతో బాటు కేన్సర్ తో బాధ పడుతున్న అర్ధాంగిని చివరిదాకా కళ్ళల్లో పెట్టుకుని కాపాడుకుంటూ, కుటుంబ బాధ్యతలను మోస్తూ కేవలం నటుడిగా మాత్రమే పేరుతెచ్చుకున్నారని చెబితే అన్యాయమవుతుంది. ఆయన ఇంకా బహుజన సామాజిక ఉద్యమకారుడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ముదిరాజు ఉద్యోగుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా చాలా కాలం పనిజేసి, ముదిరాజు వృత్తికారులను ఆదుకున్నారు. ఆయన గొప్ప గేయ, పద్య రచయిత. కథా రచయిత. నాటక రచయిత. గాయకుడు.

వేముల ఎల్లయ్య, సాగర్ల సత్తయ్య, శీలం భద్రయ్య, పెరుమాండ్ల ఆనంద్, చిలివేరు లింగమూర్తి, మాదగాని శంకరయ్య, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, మునాసు వెంకట్, బెల్లి యాదయ్య,బైరెడ్డి కృష్ణారెడ్డి, డా. తండు కృష్ణ కౌండిన్య, మేరెడ్డి యాదగిరి రెడ్డి, బోధనం నర్సిరెడ్డి, స్కై బాబా, బండారు శంకర్, పున్నమి అంజయ్య, కూరెళ్ళ పద్మాచారి, దాసు జ్ఞానేశ్వర్ వంటి సాహిత్య స్నేహితులు ఆయనకు అత్యంత ఆత్మీయులు. ఆయన రాసిన "పట్వారి"(1975)నాటిక నాటి పట్వారీ వ్యవస్థపై వ్యంగ్యంగా ప్రభావాత్మక రాసిన నాటిక. దీనితో బాటు "క్షమిత"(సాంఘిక) నాటిక మరొక ప్రసిద్ధమైంది. "తొలగిన తెరలు" సాంఘిక నాటకాన్ని రచించారు. సుమారు వందకుపైగా జానపద గేయాలు, భక్తి పాటలు, చైతన్య గీతాలు రాసి, రికార్డు చేశాడు. "మా పల్లె", "జయహో రాఘవేంద్ర", "జయహో ముదిరాజ్" , దీన బంధు", భక్తి గీతాలు", "అక్షర జ్యోతి", జయహో రమణన్న", "మహా మనిషి మల్లన్న" వంటి గేయాలు రాశాడు. వలిగొండలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన గురించి రాసిన గీతం చాలా మందిని కదిలించింది. ఆ గేయానికి మెచ్చిన నాటి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గీతరచయితగా అవార్డును అందుకున్నాడు. ఆయన మంచి పద్య రచయిత, దాశరథి శైలిలో ఆయన పద్యాలు ఉంటాయి. దాదాపుగా వెయ్యి పద్యాలు రాశాడు. అందులో ఐదు వందల పద్యాల వరకు "ఊట" పేరుతో పుస్తకాన్ని వెలువరించాడు. ఈ రచనకు ప్రసిద్ధ పద్యకవులు, ఉత్తమ విమర్శకుడుగా జాతీయ అవార్డు గ్రహీత ముదుంబై పురుషోత్తమాచార్యులు, వేణు సంకోజు లాంటి సాహిత్యకారుల ప్రశంసలు అందుకున్నారు.

తెరపై నటుడుగా, జీవిత తెరపై అధ్యాపకుడుగా, పరిశోధకుడుగా, చరిత్ర, నాటకరంగం, సాహిత్యం, సామాజిక, సంగీత రంగాలలో అవిశ్రాంతంగా కృషిచేశారు. రచయితగా గేయం, గీతం, కథ, నాటిక, నాటకం, పద్యం వంటి అనేక ప్రక్రియలలో ప్రాబల్యత చూపారు. అయినా దేనికి ఆయన ఒకరి దగ్గర ఆశపడలేదు. గుండె బైపాస్ సర్జరీ తరువాత కూడా ఎంతో ధైర్యంతో జీవించిన ఆయన, తన జీవితాన్ని, చివరకు తన మరణాన్ని తనే నిశ్చయించుకున్నాడేమో అనిపించేలా 19 ఫిబ్రవరి 2024న హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. లేఖానంద స్వామి భౌతికంగా లేకపోవడం తెలుగు సాహిత్య కళా రంగాలకు తీరని లోటు అయినా తెలుగు సాహిత్యం, తెలుగు నాటకం ఉన్నంతకాలం లేఖానంద స్వామి జీవించే ఉంటాడు.



- శీలం భద్రయ్య
98858 38288

# జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

## మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్ కార్డ్)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళా జాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా మరియు ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదే విధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవేలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు సి. సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కుంగ్ ఫూ, కరాటే పై ఆసక్తి పెంపొందించుకోవాలి



**విశ్వంభర, షాద్‌నగర్:** సమాజంలో ఆయా రంగాలలో మహిళలూ ఉన్నత రంగాలలో రాణిస్తూ దేశాన్ని ఏలే స్థాయికి చేరుకున్నారు. కానీ నేటి సమాజంలో కొందరు మహిళలూ తమను తాము రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అలాంటి సమస్యకు చెక్ పెట్టేందుకు కుంగ్ ఫూ, కరాటే వంటి యుద్ధ కళలు ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ద్వారా తమను తాము రక్షించుకునే నైపుణ్యాన్ని అందిస్తాయి. విపత్కర పరిస్థితులలో ధైర్యంగా వ్యవహరించి, తమను తాము రక్షించుకోవడంలో యుద్ధ విద్యాలు కీలకంగా ఉపయోగపడతాయి. ఈ కళలు శిక్షణ తీసుకోవడం ద్వారా మానసికంగా కూడా బలపడతారు. ఒత్తిడిని తగ్గించుకోవడం, ఏకాగ్రతను పెంపొందించుకోవడం మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం,ఆడపిల్లల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో వారి స్థాయిని పెంచడానికి కూడా దోహద పడతాయి. ప్రతి తల్లి తండ్రులు తమ తమ ఆడపిల్లలను కుంగ్ ఫు నేర్పించి వారిని శక్తివంతులుగా తయారయ్యేలా చూడాలి. షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో ఎంతోమంది ఈ కళను నేర్చుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎన్నో పథకాలు సాధించారు. మీరు కూడ నేర్చుకొని ఆత్మవిశ్వాసం తో దృఢంగా ఉండాలని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### అండగా నిలబడిన జాంబవ మహాసేన



**విశ్వంభర,రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందిన నోముల స్వామి కుటుంబానికి 13,100 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి జాంబవ మహాసేన నీర్నెముల గ్రామశాఖ నోముల స్వామి కుటుంబానికి అండగా నిలబడింది. జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ, జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉండి, నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని వారు అన్నారు. యూసూఫ్ గూడ ఆర్.సి.ఐ నోముల నర్సయ్య, నోముల యాదగిరి, నోముల సుదర్శన్, చిప్పలపల్లి రవీందర్, నోముల మల్లేష్, నోముల స్వామి, ముత్యాల శివ, నోముల శ్రీరాములు, నోముల ప్రతాప్, చిప్పలపల్లి లక్ష్మయ్య, చిప్పలపల్లి రామచంద్రం, నోముల నరసింహ, నోముల లింగయ్య, నోముల విష్ణు, నోముల పర్వతాలు, చిప్పలపల్లి నరసింహ, నోముల నరసింహ, నోముల లింగస్వామి, నోముల చిరంజీవి, చిప్పలపల్లి రాములు, నోముల మురళి, పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కో అప్టెక్స్

### ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్డులో గురువారం కో అప్టెక్స్ వస్త్ర కేంద్రాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. వస్త్ర వ్యాపారానికి దేశంలోనే తమిళనాడుకు మంచి గుర్తింపు పొందిన ప్రాంతం. చేనేత కార్మికులకు ఏళ్ల తరబడి ఉపాధిని కల్పిస్తూ వారి జీవితాలలో వెలుగులను నింపుతున్న తమిళనాడు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తెలంగాణ ప్రాంతంలో ఈ కో ఆప్టెక్స్‌లు మరిన్ని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీటిని మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల కార్మికులకు పేద ప్రధానికి ఎంతగానో ఉపయోగపడుతుందని సరసమైన ధరలు నాణ్యతకు కేరాఫ్ అనబడే వస్త్రాలయాలు కోఆర్టిక్స్, వ్యాపార సంస్థలకు వినోదాలకు కేంద్రమైనటువంటి హైదరాబాదు ఆర్టీసీ ఎక్స్ రోడ్ కూడలిలో పేద మధ్య తరగతి ప్రజల కోసం కోఅప్టెక్స్ ను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాజీ శాసనమండలి సభ్యుడు రామచంద్ర రావు లు అన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి ఆర్ గాంధీ మాట్లాడుతూ ఈ ఆ ప్టెక్స్ వ్యాపార ధోరణి మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత తో నాణ్యమైన వస్త్రాలను ప్రజలకు అందజేయడమే మా ముఖ్య ఉద్దేశమని అన్నాడు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పావని వినయ్, భాజాపా మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం నూతన కార్యవర్గం నియామకం




**విశ్వంభర, మహేశ్వరం:** పట్టణ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని మహేశ్వరం మండల కేంద్రంలోని గడికోట ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైనటువంటి అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం మాట్లాడుతూ మహేశ్వరం పట్టణ వర్తక సంఘం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. వర్తక సంఘం అభివృద్ధికి చేతనందించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధ్యక్షులు శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఒగ్గు శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా సలీం, మహేష్ ముదిరాజ్, జె శివకుమార్, ఎస్ మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పులిపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ టి. రామోజీ, పేయ్యల మహేందర్, కాకి రాజేష్, వి. ప్రసాద్ కోశాధికారి గాజుల శ్రీనివాస్, ఉప కోశాధికారి కాకి పరమేష్, గోల్కొండ రాజు, రాఘవేందర్, పూసల శివకుమార్, ప్రచార కార్యదర్శిగా బాలా చారి, దినేష్, సోషల్ మీడియా షేక్ హాజీ బాబా, కార్యవర్గ సభ్యులుగా బి. శ్రీనివాస్, ఆకుల రాఘవేందర్, పోల్కం మహేందర్, అనెగోని శ్రీకాంత్, ఏ. విక్రమ్. గ్రామస్తులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటిని నివారించాలి

### బీజేపీ మండల నాయకుడు యాకయ్య



**విశ్వంభర, నెల్లికుదురు:** మండలంలోని మునిగలవీడు జడ్పీహెచ్ఎస్ లో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకు కు వెళ్లే గేట్ వాల్ వెంటనే మరమ్మతు చేసి నీటి కలుషితాన్ని నివారించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దుస్స యాకన్న సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మామిడికుంట వద్ద ఉన్న బావి నుంచి ట్యాంక్ లోకి వెళ్లే పైప్ లైన్ కు ఉన్న గేటు వాల్ గత కొన్ని మాసాలుగా పాడైపోయి మోటారు నడిచే సమయంలో నీరు బయటికి వస్తోందని, మోటారు ఆఫ్ చేయగానే చుట్టూ ఉన్న మురికి నీరును గేట్ వాల్ ద్వారా పైప్ లైన్ పీర్చుకుం టోందన్నారు. పైపుల్లో ఉన్న నీరు మోటారు ఆన్ చేయగానే నీళ్ల ట్యాంకీ లోకి వెళ్తుందని దీంతో త్రాగునీరు కలుషితం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను గ్రామ కార్యదర్శితో పాటు ఎంపీడీవో దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకో లేదన్నారు. ఇప్పటికైనా వెంటనే రిపేర్‌చేసి రానున్న ప్రమాదాన్ని అరికట్టాలని కోరారు.



కెపిహెచ్‌బిపోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న సబ్‌ఇన్స్పెక్టర్ ఎమ్ మల్లేశంని శాలువాతో బొకేతో సతకరించిన డి. ఆర్.కె,రాంగోపాల్,రాకేష్,దినేష్ పాల్గొన్నారు.
(విశ్వంభర, హైదరాబాద్)

## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం

### రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌తో పాటు పలువురి ఆర్థిక సాయం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలోని పేదింటి వివాహాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 42,000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర అందించడం జరిగింది. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు-నాగయ్య దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21,000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ ఛైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ నాయక్ అందించారు. గానుగమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాను గుబాయి తండాకు చెందిన నేనావత రాజు అనిత కుమార్తె ఝాన్సీ వివాహానికి 21,0000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్న కింద పట్టుచీరను అందించారు. అలాగే ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు డైరెక్టర్ సేవ్యా నాయక్. 25,000 వేల రూపాయలు, మాజీ ఉప సర్పంచ్ నేనావత్ శారద పాండు 50000వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, మాజీ వార్డు సభ్యులు నెనావత్ లక్ష్మణ్ 75,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. వారికి తోడుగా, బీఆర్ఎస్ నాయకులు శ్రీను 10,000 వేల రూపాయలు, వార్డు మెంబర్ భీమన్ 4,000 వేల రూపాయలు, శంకర్ నాయక్ 5,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లాయక్ అలీ, మహేష్, హెచ్ ఆర్ దాసు, కిషన్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీశైలం, కృష్ణ, రతన్, సక్రు, వినోద్, రవి నరేష్, నాగేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం ఎన్నిక

- రాష్ట్ర అధ్యక్షుడిగా కె.ఆర్. రాజ్ కుమార్
- సెక్రటరీగా ఎండీ ఫక్రురుద్దీన్ అహ్మద్



**విశ్వంభర, బషీర్ బాగ్:** విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగులు, ఇతర సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం నూతనంగా ఏర్పాటైంది. ఈ సెంట్రల్ ఫోరంలో అన్ని జిల్లాలకు చెందిన ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ.. మొత్తం 34 మందితో కలిపి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాట్లు చేశారు. విద్యాశాఖ సెంట్రల్ యూనియన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా కె.ఆర్. రాజ్ కుమార్, సెక్రటరీగా ఎండీ ఫక్రురుద్దీన్ పాటు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనికి ఎన్నికల అధికారిగా ఆ సంఘం సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మార్గం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) చేతుల మీదుగా నియమాక్ష పత్రాలు అందజేశారు. అనంతరం జగదీశ్వర్, డాక్టర్ ముడీబ్లో పాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌కు స్కూల్ ఎడ్యుకేషన్ స్టేట్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంల్లో పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు కె.ఆర్. రాజ్ కుమార్, ఎండీ ఫక్రురుద్దీన్ మాట్లాడుతూ సెంట్రల్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్, ఎన్నికల అధికారి గోవర్ధన్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రెసిడెంట్ సత్యనారాయణ. శ్రీలత, కౌసర్, అక్బర్ హుస్సేన్, జుబెర్, నుమాన్, అనిల్, పరమేష్ దామోదర్, గౌస్, ఇస్మాయిల్, అమీర్, షుజా, కృష్ణ, ఇస్మాయిల్, షాబుద్దీన్, రాజు, రాజేశ్వర్, రవి పాల్గొన్నారు.

## గీతం అధ్యాపకుడు రవి హనుమంతుకు డాక్టరేట్



**విశ్వంభర, సంగారెడ్డి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని టెక్నాలజీ విభాగం పరిశోధక విద్యార్థి, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు రవి హనుమంత డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'వివిధ ఆపరేటింగ్ పారామితులలో టెర్నరీ ఇంధనంతో ఇంధనంగా ఉన్న ఆర్ సీసీఐ ఇంజిన్ ప్రవర్తన, వ్యాయామ విశ్లేషణ మెరుగుదల' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. రవి హనుమంత పరిశోధన అధ్యయనం ప్రకారం, అధునాతన దహన చాంబర్ డిజైన్‌తో పాటు, టెర్నరీ ఇంధన మిశ్రమాలు, మెరుగుదల చేసిన ఇంజెక్షన్ పారామితులను ఉపయోగించి, ఆర్ సీసీఐ ఇంజిన్లు ఇంజిన్ సామర్థ్యాన్ని పెంచడానికి, ఉద్గారాలను తగ్గించడానికి స్థిరమైన విధానాన్ని అందిస్తాయి. ఇది వాటిని సాంప్రదాయ డీజిల్ ఇంజిన్‌లకు ఆచరణీయమైన, ఆశాజకమైన ప్రత్యామ్నాయంగా చేస్తుంది. రవి హనుమంత సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతిచెందిన జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం



**విశ్వంభర, రామన్నపేట:** గుండెపోటుతో మృతి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల ప్రజాపక్షం పత్రికా ప్రతినిధి యండీ గౌస్ కుటుంబానికి ఆసరాగా ప్రజాపక్షం కార్యాలయం నుండి 20,000 రూపాయలను మాజీ యంఎల్ఏ, సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు అందజేశారు. వారితో పాటు సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరినర్సింహ్మా, సహాయ కార్యదర్శి ఎర్రరమేష్,శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చయాదగిరి,కళ్ళెం యాదగిరిచారి, పల్లె మల్లేష్, ఊట్కూరి కృష్ణ, కొండ వీరస్వామి ఉన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ధనావత్ పద్మా



**విశ్వంభర, త్రిపురారం:** త్రిపురారం మండలానికి చెందిన దనావత్ పద్మ త్రిపురారం మండలానికి రెండవ సారి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు సూచన మేరకు నల్గొండ జిల్లా డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి ఆదేశాలు జారీ చేశారు. తన నియమకానికి సహకరించిన పెద్దలు జానారెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయవీర్ రెడ్డి మరియు మండల నాయకులకు పద్మ కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం



**విశ్వంభర,రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించనున్న శ్రీ ఇంద్రపాల పార్వతి శంకరస్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రపాలనగరం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ మెకానిక్ దుకాణంలో అగ్ని ప్రమాదం




**విశ్వంభర, పాతబస్తీ:** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్ పుర మీర్ ఆలం ఈద్గా సమీపంలోని లారీ మెకానిక్ దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు వెంటనే ఇండ్లలోని నీరు తీసుకొని వచ్చి మంటలను ఆర్పారు. గతంలో స్థానికులు దుకాణంను తీసివేయాలని విన్నవించినప్పటికీ దుకాణం తీయడం లేదు. పాత టైర్లు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతున్నది. దానికి తోడు ఏదైనా ప్రమాదం జరిగితే మా గతి ఏంటి అని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గతంలో జిహెచ్ఎంసి కమిషనర్ మరియు మేయర్ వినతిపత్రం ద్వారా నేరుగా ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు చేపట్టలేదు. ఇకనైనా మా ఆరోగ్యం పాడవకుండా టైర్ల గోదామును, లారీల దుకాణంను బస్తీలో నుంచి తొలగించాలని ప్రభుత్వ అధికారులను స్థానికులు ప్రాధేయ పడుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకులు



**విశ్వంభర, నాగారం:** సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామంలోని నల్లగొండ -ఖమ్మం -వరంగల్ బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించ వలసిందిగా బీజేపీ నాయకులు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మండలం బీజేపీ అధ్యక్షుడు కుంభం కరుణాకర్, ఎలాచారి లింగయ్య, చింటూ, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పోలీస్ కమిషనరేట్ వార్షిక మొబిలైజేషన్



**విశ్వంభర, కరీంనగర్:** ముగిసిన కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్ రిజర్వు వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమంముగింపు సందర్భంగా డిమొబిలైజేషన్ పరేడ్ సాయుధ బలగాలు నిర్వహించాయి. ముఖ్య అతిధిగా హాజరైన అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ. ప్రతీ సంవత్సరం ఆర్మ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా నిర్వహించే వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమం గురువారం ముగిసింది. డిమొబిలైజేషన్ కార్యక్రమ పరేడ్ గురువారంనాడు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు. సాయుధ బలగాల పోలీసులు ఈ పరేడ్ నందు పాల్గొన్నారు. అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేయుటకు ముఖ్యంగా ఆర్మ్ రిజర్వు పోలీసుల సేవలు వినియోగించుకుంటామన్నారు. ఈ మొబిలైజేషన్ లో భాగంగా సాయుధ బలగాల పోలీసులకు, విధులకు సంబంధించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్ , మాబ్ ఆపరేషన్, వెపన్ ఫైరింగ్ మొదలగు అన్నీ అంశాల్లో 20 రోజుల పాటు శిక్షణ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజనీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యాలను కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన అయిల్ రవీందర్ గౌడ్ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది తదనంతరం హాస్పిటల్ బిల్లుల ఖర్చును స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండల నాయకులు, స్థానిక నాయకులతో కలిసి రవీందర్ గౌడ్‌కు 26,500 రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ ముదిరాజ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, ఏం మంజయ్య గుప్తా, మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు బి. నర్సింలు, ఎం.ఏ.అజీజ్, పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



**విశ్వంభర, కడ్తాల్:** మైసిగండి మైసమ్మ దేవాలయం సమీపంలో గురువారం చుక్క శ్రీకాంత్ గౌడ్, దన్నారం గ్రామం కందుకూరు మండలానికి చెందిన వారు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ రమావత్ తులసీరామ్ నాయక్, మైసిగండి మాజీ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఇందులో భాగంగా నాయకులు రమావత్ అమ్రు నాయక్, జరుప్ల భీమ్ నాయక్, జరుప్ల రవి నాయక్, డాన్ శ్రీను, శంకర్ నాయక్, సత్యం గౌడ్, బీచు నాయక్, సత్యం గౌడ్, శ్రీశైలం, రజినీ కాంత్, అనిల్ రెడ్డి, బిట్ల నవకాంత్, బన్సీలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన ఎంఈఓ వెంకట్



**విశ్వంభర, దోమ:** దోమ మండల పరిధిలోని బొంపల్లి పాఠశాలను గురువారం మండల విద్యాధికారి వెంకట్ సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ మిడ్ లైన్ ఆన్లైన్ ఎంట్రీ, అపార్ ఐడీ జనరేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. పెండింగ్ వర్క్ సమాచారం (ఓఎస్సీ)బడి బయటి పిల్లల సమాచారం మీ స్కూల్ లో నెల నుండి బడికి రాని విద్యార్థుల డిటైల్స్ ఇవ్వాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందే విధంగా బోధన చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్స్ యూనియన్ నూతన కార్యవర్గము ఏర్పాటయింది. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబని, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ సమక్షంలో అధ్యక్షుడిగా వరకాల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షురాలుగా నాంపల్లి నాగలక్ష్మి, సెక్రటరీగా వినోద్ కుమార్, జాయింట్ సెక్రటరగా మత్స్యగిరి, ట్రెజరరిగా భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వప్న, పబ్లిసిటీ సెక్రటరీ నవీన్ శెట్టి లతోపాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా వనిత, అలేఖ్యలు నియామక పత్రాలు అందుకున్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై పటిష్ట నిఘా

## మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్



**విశ్వంభర, కాళేశ్వరం:** ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా కొనసాగాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ తెలిపారు. గురువారం మహాదేవ పూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల, పూసుకు పల్లి, ముద్దుల పల్లిలలో ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24/7 ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ఇసుక లభించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. రీచ్‌లలో ఇసుక తీయు కార్యకలాపాలను సమీక్షించడంతో పాటు, ప్రతి రోజు ఎన్ని టన్నుల ఇసుక తీస్తున్నారని, రవాణా జరుగుతుందని టీఎస్ఎండిసి, మైనింగ్ అధికారులను అడిగి పరిశీలించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. స్టాకు పాయింట్, రీచ్‌లకువచ్చు వాహనాలు, లోడింగ్‌తో వెళ్ళు మార్గాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్, సోలార్ యూనిట్లు ఏర్పాటు ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రోజు వారీ ఎంత ఇసుక రవాణా జరుగుతుందనే వివరాలు అడిగి తెలుసుకున్న కార్యదర్శి 8 నుండి 10 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రవాణాను నియంత్రణ చేసేందుకు ఇసుక స్టాక్ ఏర్పాటుకు అలాగే వాహనాలు నిపుదలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇసుక కొరత రాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఇసుక రీచ్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక కొరత రాకుండా స్టాక్ నిల్వలు పెంచి ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గోదావరి నుండి ఇసుక తీయటానికి యంత్రాలను పెంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్‌ప్రకారం. రీచ్‌కువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, చెకింగ్‌పాయింట్ ఏర్పాటుద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు. టీజీఎంఐడీసీ వీసీ అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎంఐడీసీ పీఓరంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు.

# ఆర్.కె. పల్లిలో నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

- శోభాయ మానం.. వేణుగోపాలుని ఆలయం
- సహజ కోవెలకు సంతరించుకున్న కొత్త సొంపులు




**విశ్వంభర, నెల్లికుదురు:** కాకతీయుల కాలం నాటి సహజసిద్ధ చారిత్రక స్వయంభువుహు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునరుద్ధరణలో భాగంగా శోభాయమానంగా రూపుదిద్దుకుంది. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లిలో పురాతన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని దాతల సహకారంతో గ్రామస్తులు పునరుద్ధరణ చేశారు. నూతన విగ్రహాల ప్రతిష్ఠోత్సవ క్రతవులు నేటి నుంచి ఈనెల 23 వరకు కొనసాగనున్నాయి. కాకతీయుల రాజుల కాలంలో నిర్మించిన ఆలయానికి పూర్వవైభవం చేకూర్చడానికి గ్రామస్తులు కంకణ భద్దులై యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి చేశారు. ఆలయాన్ని పునరుద్ధరించి రుక్మిణి దేవి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి నూతన విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్నారు. గ్రామస్తులు దాతల సహకారంతో ఆలయ పునరుద్ధరణ, మెట్లు నిర్మాణం, సీసీ రోడ్డు ఏర్పాటు నూతన విగ్రహాల తయారీ చేపట్టారు.

### నేటి నుంచి 23 విగ్రహ ప్రతిష్ఠోఉత్సవాలు..

**నేటి నుంచి ఈనెల 23 వరకు మహిమాన్విత ఆలయంలో నూతన విగ్రహాలు ప్రతిష్ఠాపన గావించడానికి ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా పూర్తి చేశారు. గుడి వద్దకు గతంలో సరైన దారి లేదు. కొత్తగా ఆలయానికి దారిని ఏర్పాటు చేసి మెట్లు సైతం నిర్మించారు. దేవాలయం వద్దకు ఇటీవల సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీతోపాటు పలువురు వ్యక్తులు యువకులు గ్రామస్తులు గుడి పునర్నిర్మాణంలో చురుగ్గా పాల్గొంటూ తమకు తోచిన విధంగా పనులలో ప్రత్యక్షంగా పరోక్షంగా తమ వంతు కృషి చేశారు.**

# కష్టాలకు ఎదురెళ్లి .. లక్ష్యాన్ని సాధించిన యువతి

- ఏక కాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు
- లక్ష్మాపురం గ్రామానికి చెందిన కలుకూరి సునీత ప్రతిభ
- గురుకుల పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్, పీఈటీగా నియామకం
- చిన్ననాటి నుంచి చదువంతా ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే
- ప్రతిభ ఉంటే చాలు అడ్డురాని పేదరికం
- అభినందనలు తెలిపిన గ్రామస్తులు, మిత్రులు



**విశ్వంభర, రామన్నపేట:** పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని.. కష్టాలు ఎదురైనా తలవంచక అనుకున్న లక్ష్యాన్ని సాధించింది రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన కలుకూరి నర్సింహ, సోమలక్ష్మి దంపతుల కూతురు సునీత. ఇటీవల ప్రకటించిన గురుకుల స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 382 ర్యాంకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో మెరుగైన ర్యాంకు సాధించారు. ఇందుకు సంబంధించి నియామక పత్రాన్ని 2024 ఫిబ్రవరి నెలలో ఎల్‌బీస్టేడియంలో అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే 2017 విడుదలైన గురుకుల పీఈటీ నోటిఫికేషన్‌కు సంబంధించి ఫలితాలు ఇటీవలె వెలువడటంతో పీఈటీగా ఉద్యోగం సాధించి పలువురు ఆదర్శంగా నిలిచారు.

**కష్టాలతో చదువులు సాగిస్తూ..**

ఈ ఉద్యోగం సాధించడానికి ముందుకు సునీత ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆది నుంచి పై చదువుల వరకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే విద్యను అభ్యసించారు. చిన్నప్పటి నుంచే తండ్రి పట్టించుకోకపోవడంతో తల్లి సోమలక్ష్మితో కలిసి వలిగొండ మండలం దుప్పెల్లి గ్రామంలోని అమ్మమ్మ ఇంటి వద్దే పెరిగింది. తల్లి కూలీ పనులు చేసుకుంటూ సునీతను పోషించింది. పదవ తరగతి వరకు గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో చదివిన సునీత ఇంటర్ వలిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేసింది. అనంతరం సుమారు 25 కిలో మీటర్ల దూరంలో ఉన్న రామన్నపేట మం డలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించారు.

**చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి..**

కలు కూరి సునీతకు చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి ఎక్కువ. స్కూలు, కాలేజీల్లో చదువుతూనే జిల్లా సా?యి, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణిస్తూ పలు పతకాలు సాధించింది. ఇదే ఆసక్తితో డిగ్రీ పూర్తి కాగానే పీఈటీ కావాలని లక్ష్యం పెట్టుకుంది. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో బీపీఈడీ (బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) సీటు సాధించి తల్లిదండ్రులకు దూరంగా వెళ్లి చదువుకుంది. అక్కడ ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణ సాధించింది. అనంతరం 2016లో ఉస్మానియా యూనివర్సిటీలో ఎంపీఈడీ (మాస్టర్‌ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) పూర్తి చేసింది.

**ప్రయత్నం ఆపకుండా పోటీ పడుతూనే..**

ఆర్థిక ఇబ్బందులే సునీతను విజయం సాధించేలా చేశాయి. చదువు పూర్తి కాగానే పీఈటీగా పనిచేస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ వచ్చింది. 2017లో వెలువడిన గురుకుల జేఎల్ నోటిఫికేషన్‌లో ఒక్క మార్కుతో ఉద్యోగం కోల్పోయింది. అంతటితో ఆగకుండా కానిస్టేబుల్, కేజీబీవీ, నవోదయ పాఠశాలల్లో, 2018 డీఎస్‌సీలో పీఈటీ నియామక పరీక్ష రాసిన ఉద్యోగం సాధించలేకపోయింది. 2022లో వీరికి వివాహం కాగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే చిన్న ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ 2023 ఆగస్టులో గురుకులం ఫిజికల్ డైరెక్?ర్ పరీక్ష రాసింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి మెరుగైన ర్యాంకు పొంది ఉద్యోగం సాధించింది. అలాగే 2017లో గురుకుల నోటిఫికేషన్‌కు సంబంధించి కోర్టు కేసు అనంతరం ఇటీవలె ఫలితాలు విడుదల కాగా అందులోనూ పీఈటీగా ఉద్యోగం సాధించారు. ఏకకాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో సునీతను గ్రామ మాజీ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

**తల్లిదండ్రుల కృషితోనే..**
**- కలుకూరి సునీత, లక్ష్మాపురం**

గురుకులంలో ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది. చాలా ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నా. గతంలో కొన్ని ఉద్యోగాలు దగ్గరి వరకు వచ్చి పోయాయి. అంతటితో ఆగకుండా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడుతూనే ఉన్నాను. డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

## ఆలయంలో చిలుక ఉపేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లోని ప్రత్యంగిరా పరమేశ్వరి దేవి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా దేవాలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ ఉపేందర్ రెడ్డి కి శాలువా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటి సెక్రటరీ రామారావు, ఆర్యవైశ్య సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ వెంకటేష్ గుప్తా, పెద్దవూర సైదులు, శ్యామ్, వేణుమాధవ్, సతీష్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశయ సాధనకు కృషి చేద్దాం: దేప భాస్కర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:** అమరుడు సిరిగిరిపురం యాదయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపీసీసీ సభ్యులు దేఫ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం, సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని కొత్తపేట్ చౌరస్తాలో వున్న తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర కోసం అమరుడైన తెలంగాణ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్య 15 వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ప్రజలందరి మనస్సులను యాదయ్య మరణం కదిలించిందన్నారు. ఉస్మానియా యూనిర్సిటీ ఎన్‌సీసీ గేట్‌కు యాదయ్య పేరు పెట్టాలని పలువురు వ్యక్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, నల్లెంకి ధనరాజ్ , చిక్కుళ్ళ శివ ప్రసాద్, మధుసూదన్ రావు, గట్ల రవీంద్ర, తలాటి రమేష్, శ్రీశైలం, నరసింహ, ఇమ్రాన్ అలీ, పెద్దవూర సైదులు, నయీం, జంగా రెడ్డి, పాల్గొన్నారు.

## కులగణన రీ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**విశ్వంభర, సరూర్ నగర్:** కులగణన రీ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని బి.సి.కమీషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణలలో పలు ఆరోపణలు వచ్చినందున తిరిగి సర్వే చేపట్టినందున రాపోలు జయప్రకాష్ గురువారం సరూర్ నగర్ డివిజన్ లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు, సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులు శంకర్ యాదవ్‌తో కలిసి కులగణనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ కుల గణనలొ పాల్గొనని వారిని కలిసి ప్రభుత్వం రి సర్వే చేపట్టినందున గతంలో నమోదు చేసుకొని వారు ఈసారి తప్పనిసరిగా తమ పేర్లను కులాల వారిగా పేర్లను నమోదు చేసుకొని ప్రభుత్వానికి కుల సంఘాల అభివృద్ధికి సంక్షేమానికి దోహదపడాలని పేర్కొన్నారు. కులగణన సర్వేపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలో నిజము లేదని కొంతమంది ఉద్దేశపూర్వకంగానే కుల సర్వేలో పాల్గొనలేదని తెలిపారు. ఇప్పటికైనా రీసర్వే లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు కులగణన సర్వేను సమగ్రంగా చేయించేందుకు బీసీ కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అధికారులు ఇప్పటికైనా ప్రతి ఇంటికి వెళ్లి సర్వేలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో మహేందర్ యాదవ్, వన్నాడి శ్రీనివాస్, ధన్ రాజ్ గౌడ్, ఇమ్రాన్ అలీ, చిక్కుల్ల శివ కుమార్, షఫీ, యూనస్, జంగారెడ్డి, అరుణ, సుశీల, సంగీత, అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మి నర్సింహ స్వామి కళ్యాణ వైభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో 108 కళ్యాణములు: జగిని శ్రీనివాస్ గుప్తా



**విశ్వంభర, ఎల్బీనగర్:** లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మి నరసింహస్వామి పుట్టినరోజు నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున 9 సంవత్సరాల పాటు 108 శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వారి కళ్యాణములను నిర్వహిస్తున్నామని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ వైభవ ట్రస్ట్ అధ్యక్షుడు, జగిని ఫర్నిచర్ అధినేత జగిని శ్రీనివాస్ గుప్తా తెలిపారు. 108 కళ్యాణములు జరిపించాలానే దైవ సంకల్పంతో 9 మందితో ఈ ట్రస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. లక్ష్మి నర్సింహా స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఏప్రిల్ 4, 2022 తేదీ నుంచి నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు 37 కళ్యాణములను వైభవంగా నిర్వహించామని తెలిపారు. 2031 ఫిబ్రవరి నెల వరకు మిగిలిన 71 కళ్యాణములు నిర్వహించదలిచామని తెలిపారు. ఎవరైనా భక్తులు వారి ఇంట్లో స్వామి వారి కళ్యాణము నిర్వహించతలచినట్లయితే మమ్ములను సంప్రదిస్తే స్వాతి నక్షత్రం రోజున యాదగిరిగుట్టలో ఉదయం గిరి ప్రదక్షిణ నిర్వహించి, అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని వారి ఇంటి వద్దనే, వారి చేతుల మీదుగా అభిషేకములు, కలుశ పూజలు, అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం 12 కళ్యాణాలు మాత్రమే నిర్వహిస్తామని...కావున ఇట్టి గొప్ప దైవ కార్యాన్ని వారి ఇంట్లో స్వామి వారి కళ్యాణము జరుపాలనుకునే భక్తులు 9246736533, 9848066156 నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గుబ్బ లింగేశ్వర్ గుప్తా, కోశాధికారి వాడకట్టు నరేందర్ గుప్తా, ఉపాధ్యక్షులుగా చింతల సంఘమేశ్వర్ గుప్తా, గజవెల్లి సాంబమూర్తి గుప్తా, పీ అర్ ఓ నాంపల్లి శ్రీనివాస్, సభ్యులు చందా భాస్కర్, జూలూరు శ్రీనివాస్, గాద శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సంచాలకులు రుపోజ్ దత్తమునిని కలిసిన నూతన కార్యవర్గం



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్స్ ఇటీవల నూతన కార్యవర్గము నియామకం జరిగింది. గురువారం అర్థ గణాంక శాఖ సంచాలకులు రుపోజ్ దత్తము ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ ప్రణాళిక శాఖ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, డివైఎస్ఓ శ్రీనివాస్, అధ్యక్షుడు వరకాల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షురాలు నాంపల్లి నాగలక్ష్మి, సెక్రటరీ వినోద్ కుమార్, జాయింట్ సెక్రటర మత్స్యగిరి, ట్రెజరరి భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వప్న, పబ్లిసిటీ సెక్రటరీ నవీన్ శెట్టి లతోపాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు వనిత , అలేఖ్యలు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థ వినియోగదారునిపై ఆధారపడి ఉంటుంది

## శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. జాస్తి రవి కుమార్




**విశ్వంభర, కరీంనగర్:** అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఏబీజీపీ) స్వర్ణ (50వసంతాలు) జయంతి ఉత్సవాల ముగింపులో భాగంగా గురువారం రోజున తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్‌లో వినియోగదారుల చట్టం పై అవగాహన సదస్సు ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. జాస్తి రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని, వస్తువుల కొనుగోలు విషయంలో తగిన అవగాహన కలిగి ఉండాలని, మార్కెట్లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి కొనుగోలు సందర్భంగా క్యాష్ బిల్ తీసుకొని అవసరమైన టాక్స్ కట్టినట్లయితే మోసపోకుండా ఉండే అవకాశంతో పాటుగా మనం కట్టిన టాక్స్ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా ప్రభుత్వం వెచ్చిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి లో ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశనుండి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని తోటి వారికి సహకారం ఆదించాలని సూచించారు.రోడ్డు ప్రమాధాలు జరుగకుండా ఉండటానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వస్తువులు కోనేముందు నాణ్యత, వారంటీ, గ్యారంటీ, అన్ని తెలుసుకొని సరైన రసీదు పొందాలని తెలిపారు.. కార్యక్రమ ముఖ్య వ్యక్త గా విచ్చేసిన ప్రజ్ఞాభారతి రాష్ట్ర సహాయ కార్యదర్శి డా. నిరంజనా చారీ మాట్లాడుతూ వినియోగదారులు తప్పుడు ప్రకటనలతో తప్పు దారి పడుతూ, నాణ్యత ప్రమాణాలు లేని వస్తువులు అధిక ధరలకు పొంది మోసపోవడం జరుగుతుందనీ, అందుకోసం వినియోగహరు రక్షణ చట్టం ప్రతి ఒక్కరు తెలుసుకొని ఇతరులకు అవగాహనా కల్పించాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 లోని ఆరు (6) ప్రాథమిక హక్కులైన భద్రత హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంచుకునే హక్కు, వినబడే హక్కు, పరిష్కారాన్ని కోరే హక్కు, వినియోగదారుల విద్యా హక్కులపైన విశ్లేషణ చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమి షన్ గురించి తెలియజేశారు. వినియోగదారుల అవగాహన హక్కు కాదు ఒక విధి అని జాగో గ్రాహక్ జాగో అంటూ దేశ ప్రజలను చైతన్య పరచడంలో ఏబీజీపీ ఎంతో కృషి చేస్తుంద న్నారు. ఆ దిశలో అనేక కార్యక్రమాలు ఏబీజీపీ అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవ ర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ ప్రకటిం చారు. అధ్యక్షులుగా నలువాలా రాజేందర్, ఉపాధ్యక్షులు హరి ప్రసాద్, భగవాన్ రెడ్డి, గంద్ర సత్యనారాయణ రావు, కార్య దర్శి సురభి శ్రీధర్, సహాయ కార్యదర్శులు చిదురాల రామ్ మోహన్, రాపర్తి శ్రీనివాస్, కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శి కొత్తకొండ సాయికృష్ణ సభ్యులుగా దండే శ్రీనివాస్, అన్నాడి అశోక్ రెడ్డి, కంది శ్రీనివాస్, అంజిరెడ్డి, కుమారస్వామిలు ఎన్నికయ్యారు.

## ఇండియాలో ఇప్పుడేం చేయాలి..
# మాల్యాద్రి రాసిన పుస్తకావిష్కరణ



**విశ్వంభర, హైదరాబాదు:** హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన పొలిటికల్ సెంటర్ ఆధ్వర్యంలో సాదు మాల్యాద్రి రాసిన ఇండియాలో ఇప్పుడేం చేయాలి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఛైర్మన్ నల్లా సూర్య ప్రకాష్, విముక్తి చిరుతల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్ లు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ మార్క్సిజం, అంబేద్కరిజం రెండూ పరస్పర పూరకాలని, అయితే రెండు సిద్ధాంతాల ఆధారంగా ఏర్పడిన పార్టీలు లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమయ్యాయని వందేళ్ల కమ్యూనిస్టు పోరాటాలు, నూటాయాభై యేండ్ల కుల నిర్మూలన పోరాటాలు సమాజాన్ని చాలా మార్చాయని అన్నారు. ఫాసిస్ట్ బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన సందర్భంలో లాల్, నీల్ పార్టీలు ఆత్మ విమర్శ చేసుకోవడానికి రచయిత సాదు మాల్యాద్రి రాసిన పుస్తకం తోడ్పడుతుంది అని ఆయన అన్నారు. పుస్తక రచయితను అతిథులు అభినందించారు. జె బి రాజు, దండి వెంకట్, రాములు, సుధాకర్, డా. సురం నాయక్ పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఎప్పుడు తెరుస్తారో..?
# సమయపాలన పాటించని గ్రంథాలయ శాఖ




**విశ్వంభర, మేడిపల్లి:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సంబంధిత శాఖ అధికారులు ఎప్పుడూ తెరుస్తారో తెలియని పరిస్థితిలో గ్రామ ప్రజలు ఉన్నారు. ప్రతిరోజు ఉదయం దినపత్రిక చదవనిదే సీనియర్ సిటిజన్స్‌కు రోజు గడవదు, అలాగే విద్యార్థులు యువకులు పోటీ పరీక్షలకు పాల్గొనేవారు మండల కేంద్రంలో గల శాఖ గ్రంధాలయానికి వెళ్తుంటారు. గ్రంధాలయ ఉద్యోగులు సమయపాలన పాటించక ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం సాయంత్రం నిర్ణీత సమయాలలో అందుబాటులో ఉంచాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా అద్దె భవనంలో కొనసాగుతుండడం, వారంలో ఒకరోజు ఉదయం ప్రారంభించి సాయంత్రం లోపే మూసివేయడం జరుగుతుందని ప్రజలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ అధికారులు స్పందించి నిర్ణీత సమయాల్లో గ్రంధాలయాలు పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు, యువకులు, సీనియర్ సిటిజన్స్ కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శులు,
# మండల అధికారులతో కలెక్టర్ సమీక్ష



**విశ్వంభర, మేడిపల్లి:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం ప్రజ పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులతో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 శాతం ఇంటి పన్ను కచ్చితంగా వసూలు చేయాలని కలెక్టర్ అన్నారు. మేడిపల్లి మండలంలోని ఆయా గ్రామాల వారీగా ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు. మార్చ్ 8 వరకు ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బోర్ వెల్స్ చేతి పంపులు 3 హెచ్పి మోటార్స్ సింగల్ ఫేస్ మోటార్స్ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మేడిపల్లి భీమారం రెండు మండలాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.నర్సరీలు కంపోస్ట్ యార్డ్ వాటర్ ప్లాంటేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుండి ప్రతి గ్రామంలో ట్రాక్టర్లు తిరగాలని చెత్త సేకరణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో, జివాకర్ రెడ్డి డీపీఓ, మధన్ మోహన్, ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో హైడ్రా కూల్చివేతలు



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126వ డివిజన్ జగదిరిగుట్టలోని ఆల్విన్ కాలనీ భూదేవి హిల్స్‌లో హైడ్రా అధికారులకు కూల్చివేతలు చేపట్టారు. తన ఇల్లును కూల్చవద్దంటూ బాధితుడు రవి జేసీబీ ముందు కూర్చొని అడ్డుకున్నారు. తాను ఒక సంవత్సరం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి కొనుగోలు చేసిన ప్లాట్ ను అక్రమంగా తొలగించడం పై ఆగ్రాయించాడు. తన భూమిని అమ్ముకొని మరి ఇక్కడ ప్లాట్ కొనుగోలు చేస్తున్నట్టు తెలిపాడు. సంవత్సరం క్రితం 50 గజాలను బాలకృష్ణ అనే వ్యక్తి వద్ద 15 లక్షల కొనుగోలు చేసిన రవి. ఎఫ్‌టిఎల్ అని తెలిసి ఉంటే నేను కొనుక్కునే వాడినే కాదని వాపోయాడు. తనకు న్యాయం చేయాలంటూ నిరసనకు దిగిన బాధితుడు. తాను మోసపోయానని, తనకు న్యాయం జరిగే వరకు ఇకనుండి కదిలే ప్రసక్తి లేదని కూర్చున్నాడు. పోలీసు వారు నచ్చచెప్పి అక్కడి నుండి పంపించారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు



**విశ్వంభర, మహబూబాబాద్:** రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకుగాను సమస్యాత్మక ప్రాంతాల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరాలో సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలను నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి, ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓలు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన జీవితాన్ని ప్రపంచానికి అందించింది గిరిజనులే

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** రవీంద్ర భారతిలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ బండారి హోమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. గిరిజన జాతిని చైతన్య పరిచేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, పూజ్యనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంత్యుత్సవాల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 'బంజారా ధార్మిక వ్యాప్తి మహాసంఘ్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగ్ భండారో హోమంలో భాగస్వామి కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ చరిత్రలో గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో.. విదేశీయులు దండయాత్రనుంచి దేశాన్ని కాపాడే ప్రయత్నంలో ఆదివాసుల పాత్ర కీలకమన్నారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. ప్రకృతిని కాపాడేందుకు కృషిచేస్తూ.. ఓ ఆదర్శవంతమైన జీవితాన్ని ప్రపంచానికి అందించింది గిరిజనులే అన్నారు. కాలక్రమేణా.. విదేశీ దురాక్రమణదారుల కుట్రల కారణంగా బంజారాలు చెల్లాచెదురై, వ్యసనాలకు గురై, మతమార్పిడులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంలో మహాపురుషుడైన శ్రీ సేవాలాల్ చూపిన మార్గం అత్యంత విలువైనదని తెలిపారు. బంజారాల సాధికారత అవసరాన్ని, విద్యను అభ్యసించడం, ఐకమత్యంగా ఉండాల్సిన అవసరాన్ని బోధించారు.ధర్మ బద్ధంగా నడుచుకోవడం, ఆధ్యాత్మిక జీవనశైలిని అనుసరించడం, ప్రకృతిని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని సేవాలాల్ మహారాజ్ ఆచరించి చూపించారు. అదే సమయంలో బంజారాలపై జరిగే కుట్రలను తిప్పికొట్టేలా వారిని యోధులుగా తీర్చిదిద్దారు. నిరాడంబరమైన జీవనం, స్వచ్ఛతను అలవర్చుకోవడం, శాఖాహారాన్ని అలవాటు చేసుకోవడం, మహిళలను గౌరవించడం వంటి ఎన్నో బోధనలు సంత్ సేవాలాల్ జీవితం మనకు నేర్పించింది. శ్రీ సంత్ సేవాలాల్ తోపాటు ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే సంత సేవాలాల్ జయంతి ఉత్సవాలను కేంద్రప్రభుత్వం నిర్వహించింది వారి సేవాలని గుర్తించి మహారాష్ట్ర నాగపూర్ ముంబైలో సేవాలాల్ కార్యక్రమాలు భారత ప్రభుత్వం చేసింది. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్ర మాలు నిర్వహిస్తాం బంజారా బాషకు గుర్తింపు ఇవ్వాలి ఆ దిశగా కృషి చేస్తాం ఇలాంటివెన్నో మోదీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదలుపెట్టింది.భారతదేశపు మూల పురుషులుగా మిమ్మల్ని నిరంతరం గౌరవించుకోవడం మా ప్రభుత్వం బాధ్యత అన్నారు. మీరు కూడా సంత్ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ఐకమత్యంతో ముందుకెళ్తూ సద్వినియోగం చేసుకోవడంతోపాటుగా మతమార్పిడులకు బాధితులు కాకుండా ముందుకెళ్లాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# మే12 నుండి ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు




**విశ్వంభర, హైదరాబాద్:** ఈ నెల 18,19 తేదీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన యంసిపిఐ(యు)రాష్ట్ర కమిటీ సమావేశాల నిర్ణయాలను 20 ఫిబ్రవరి 2025 న హైదరాబాద్ బాగ్ లింగం పల్లి లోని ఓంకార్ భవన్ లో యంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్‌తో కలసి మీడియాకు తెలియ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ యంసీపీఐ(యూ) వ్యవస్థాపక నేత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఐదు ఎన్నికల విజేత, భూస్వామ్య దోపిడీ పాలకవర్గాలకు సింహ స్వప్నం, కమ్యూనిస్టు సామాజిక ఉద్యమ పితామహుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు సంవత్సరం పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అందులో బాగంగా 2025 మే 12న ఆయన పుట్టినరోజున ఈ శతజయంతి వార్షికోత్సవాలు వరంగల్ జిల్లా మచ్చాపూర్ వద్ద నిర్మాణం అయిన వారి స్మారక స్థూపం వద్ద ఘనంగా పారంబించి, 12 నెలలు పాటు రాష్టం లోని 33 జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించి, హైదరాబాద్‌లో భారీ సభ నిర్వహించాలని 2026 మే12న వరంగల్ జిల్లా నర్సంపేటలో శతజయంతి ముగింపు సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించిదని తెలిపారు. రానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం, అన్ని రంగాల్లో ఉన్న ప్రజలకు అనుకూలంగా బడ్జెట్ రూపోందించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తలమానికంగా బడ్జెట్ కెటాయింపులు జరుగాలని ఈ లోపు బీసీ లకు సబ్ ప్లాన్ రూపోందించి, అన్ని వర్గాలకు ప్రాదాన్యత ఇవ్వాలని, మహిళా సంక్షేమానికి,యువజన, ఉద్యోగ వర్గాలకు, విద్యా రంగానికి, ఆరోగ్య రంగానికి, వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక రంగానికి జనాభా నిష్పత్తి లో ప్రభుత్వం రంగంను ప్రోత్సాహంతో ముందుకు తీసుకు వెళ్ళే విధంగా తాగు నీరు, సాగునీరు, సాగునీటి ప్రాజెక్టుల బడ్జెట్ కెటాయింపులు శాస్త్రీయంగా చేయాలని ఇందుకోసం యంసీపీఐ(యూ) పార్టీ దశల వారిగా ప్రజా ఆందోళన కార్యక్రమాలను నిర్మాణం చేయాలని ప్రజా సంఘాలు ఎక్కడిక్కడ ఆయా రంగాల్లో శాస్త్రీయమైన కెటాయింపు కోసం ఉద్యమాలు నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అందులో బాగంగా ఫిబ్రవరి 28 వ తేదీన అన్ని తహసీల్దార్ ఆఫీసుల ముందు ధర్నాలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది. కమ్యూనిస్టు ప్రణాలిక విడుదల అయిన ఫిబ్రవరి 21 న రెడ్ బుక్ డే నిర్వహించాలని ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాఖలు అన్ని స్టడీ సర్కిల్సు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది.

# ఆపదలో ఉన్న అందుల కుటుంబాన్ని ఆదుకోండి



**ఫోన్ పే, గూగుల్ పే 6309882351, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబర్ 41122189684 సహాయం అందించగలరు.**

**విశ్వంభర, నాగారం:** అంధత్వంతో ఇద్దరు అక్క చెల్లెల్ల జీవితం పూర్తిగా అంధకారం అవడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. వారి తీరును చూస్తే ఎవరికైనా కడుపు తరుక్కుపోతుంది. ఈ దీన గాధ గురించి తెలుసుకోవాలంటే సూర్యాపేట జిల్లా నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలోకి వెళ్లాలి. నాతి రమేష్ –రాణి దంపతుల రెక్కాడితే కానీ డొక్కాడనీ నిరుపేద కుటుంబం, వీరికి సునిత నవ్య ఇద్దరు కూతుళ్లు, నరేష్ కుమారుడు ఉన్నారు. పుట్టుకతోనే సునీత, నవ్య లకు చూపులేక వారి జీవితానికి పెను శాపంగా మారింది. వాళ్ళిద్దరూ ప్రపంచాన్ని చూడలేని దౌర్భాగ్య స్థితి, తండ్రి రమేష్ ఇసుక లారీలకు ఇసుక ఎత్తే కూలి పనులు చేసే క్రమంలో నరాలు సత్తుబడిపోయాయి పక్షవాతం బారిన పడ్డాడు. తల్లి రాణి హైదరాబాదులో ఇరుగు పొరుగు ఇండ్లలో పాచి పనులు చేసు కుటుంబాన్ని నడిపేది, ఇటీవల రాణి కడుపులో క్యాన్సర్ గడ్డ ఏర్పడడంతో ఆపరేషన్ అత్యవసరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు. కుటుంబం గడవడమే అష్ట కష్టంగా ఉన్న తరుణంలో ఆపరేషన్ అయ్యే ఖర్చు తాను భరించలేనని దిగులుతో రాత్రింపగళ్ళు నిద్రపోకుండా పదేపదే ఆలోచించసాగేది. అనుకోకుండా ఒక రోజు రాత్రి విధి వక్రీకరించడం తో రాణి గుండెపోటుకు గురై మృత్యువాత పడింది. కుటుంబం పెద్దదిక్కు రమేష్ పక్షవాతంతో అచేతన స్థితిలో ఉండడం, అక్క చెల్లెలు అంధకారంలో ఉండటంతో ఇప్పుడు ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది. చివరికి తల్లికి దినకర్మలు చేయలేని స్థితిలో ఉన్నారు. మనసున్న మహారాజులు, పెద్దలు ఈ నిరుపేద కుటుంబానికి సహాయం చేసే ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాన్నికి సహాయం చేసి అందురాళ్లను ఆదుకోవాలని కోరుతున్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు వెంకటయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. **(విశ్వంభర, రామన్నపేట)**

## హిందూ స్మశాన వాటికను
## సందర్శించిన తహసీల్దార్



**విశ్వంభర, పాతబస్తీ:** హైదరాబాద్ పాతబస్తీ అరుంధతి కాలనీ కృష్ణారెడ్డి నగర్ లోని హిందుస్మశాన వాటిక సర్వే చేయవలసిందిగా స్థానిక ప్రజలు కోరగా బండ్లగూడ ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి అరుంధతి కాలనీ కృష్ణారెడ్డి నగర్ స్మశాన వాటికను సందర్శించిన అనంతరం ఈ సర్వే రిపోర్ట్ అతి తొందరలోనే చేస్తానని తెలియజేయడం జరిగింది. చంద్రాయణ గుట్ట కన్వీనర్ ఎడ్ల పండరినాథ్, స్టేట్ ఆఫీసర్ కొడి సురేందర్, ఎస్సీ మోర్చా తెలంగాణ స్టేట్ సెక్రటరీ కందడి సురేష్, డివిజన్ ప్రెసిడెంట్ ఉప్పు గుడ్ ఎం సాయి ప్రసాద్, మాజీ అధ్యక్షుడు అక్కిన మోని వెంకటేష్, దేవేందర్, బాలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రెటరీగా షేక్ జాను



**విశ్వంభర, మిర్యాలగూడ:** ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అలకలంబ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొగిలి సునీతారావు చేతుల మీదుగా హైదరాబాద్ గాంధీ భవన్ నందు నల్గొండ జిల్లా మిర్యాలగూడ షేక్ జాను స్టేట్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రెటరీగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విధాల పదవిలో తనకర్తవ్యంనిర్వహిస్తానని తెలిపారు.

## నిక్కా హెల్త్ కేర్ సెంటర్ తనిఖీ



**విశ్వంభర, మహబూబాబాద్:** డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల నిక్కా హెల్త్ కేర్ సెంటర్ని తనిఖీ చేశారు. హాస్పిటల్ రికార్డ్సను పరిశీలించి ఇన్ పేషెంట్స్ వివరాలను, రిజిస్టర్ ఔట్ పేషెంట్స్ రిజిస్టర్, పేషెంట్స్‌కు అందిస్తున్న సేవల గురించి, ల్యాబ్ పరీక్షల అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు, గీత పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛను కల్పించాలి
- న్యూడెమోక్రసీ రాజధాని నగరంలో కవాతు



**విశ్వంభర, హైదరాబాదు:** రేవంత్ సర్కార్ గత 15 నెలలుగా సాగిస్తున్న పాలనలో తాను ఇచ్చిన 6 గ్యారంటీలను, ఏడో గ్యారెంటీగా ఉన్న ప్రజా స్వామిక పాలన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ న్యూడెమోక్రసీ గురువారం హైదరాబాద్ మహానగరంలో వేలాది మందితో ప్రజా ప్రదర్శన నిర్వహించింది. సుందర విజ్ఞాన కేంద్రం నుండి బయలుదేరిన ఈ ప్రజా ప్రదర్శన ఇందిరాపార్క్ వద్ద ప్రజా మహా ధర్నాగా మారింది. ఈ ధర్నాను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జెవి చలపతిరావు ప్రారంభించగా, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు ముఖ్య వక్తగా మాట్లాడుతూ రేవంత్ సర్కార్ వెంటనే తాను ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాదిమంది ప్రజలు పక్క ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. 15 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ వైఫల్యం చెందిందన్నారు. రైతు భరోసా రైతు బీమా రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడంతో రేవంత్ సర్కార్ పై అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన అసంతృప్తిలో ఉన్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిర్దిష్టమైన కార్యాచరణను ప్రజల ముందు ఉంచాలన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు చేసుకున్నాక మళ్లీ మీ సేవలో దరఖాస్తులు తీసుకోవలసిన అవసరం ఎందుకొస్తుందన్నారు. కార్మికుల వేతనాలు పెంచాలని బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని లేకుంటే మరోసారి తెలంగాణలో మిడిల్ ఉద్యమం ముందుకు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, కే గోవర్ధన్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, పీఓడబ్ల్యూ జాతీయ నాయకులు గాదె ఝాన్సీ, విసంధ్య, ఐఎఫ్‌టీయూ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, పీడీఎస్‌యూ జాతీయ నాయకులు పి. మహేష్ మాట్లాడారు. ప్రదర్శనలో ఇందిరా పార్కులో జరిగిన ప్రజా మహాధర్నాలో వేలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి పాల్గొన్నారు. అరుణోదయ కళారూపాలు సభికులను ఆకర్షించాయి.

## నివాళులర్పించిన సబితా ఇంద్రారెడ్డి

**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన 21 ఏళ్ల పసి వయసులో తెలంగాణా సాకారం కోసం భగభగ మండే మంటల్లో ఎర్రటి సూర్యుడిలా తాను జ్వలించి కోట్లాది మంది ఆకాంక్ష అయిన తెలంగాణా సాదనలో అమరడైన అమరవీరుడు తమ అమరత్వంతో యావత్ తెలంగాణ రాష్ట్ర సాదనకై ముందడుగు వేసిన విద్యార్థి అమరుడు కీర్తిశేషులు సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా నాగారం గ్రామంలో ఆయన సమాధి వద్ద మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## బైకు, కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన దప్పుకిషోర్, నిడదవెల్లి సందీప్ రోజులాగే పెద్దపులి నాగారం గ్రామం నుండి బైక్ పై ఉద్యోగానికి బయలుదేరారు. గ్రామ శివారులో పెద్ద గోల్కొండ నుండి వేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొనడం జరిగింది. బైక్ పై ప్రయానిస్తున్న దప్పు కిషోర్‌కి, ఎడమ కాలు, నిడదవెల్లి సందీప్‌కి కుడికాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల ఉన్న వ్యక్తులు వెంటనే శంషాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## పెళ్లిరోజు సందర్భంగా శివ స్వాములకు అన్నదానం

### మాజీ జెడ్పీటీసి బొల్ల శివశంకర్



**విశ్వంభర, చౌటుప్పల్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ జడ్పీటిసి బొల్ల శివశంకర్-కవితల పెళ్లిరోజు సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల నూతన శివాలయంలో గల శివ స్వాములకు, గురు స్వాములకు, దోర్నాల గజేందర్ పద్మశాలి గురు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అధిమూలం శంకర్ జులు శంకర్ , బండి స్వామి,కుక్కల నర్సింహా, భోగ నర్సింహా, కోయడ కృష్ణ, వనం సత్యనారాయణ, ముప్పిడి కృష్ణ, పిట్టల సదానథం పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో వైశ్య భీష్మ పితామహుడు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షుడు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ అడ్వైజరీ బోర్డు కమిటీ ఛైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ వైస్ ఛైర్మన్, పూర్వపు తెలంగాణ ప్రభుత్వ టూరిజం శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తెలుగు రాష్ట్రాల ఏకైక ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, వైశ్య కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కల్వ సుజాత, టింబర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చకిలం రమణయ్య, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మహాసభ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న మిడిదొడ్డి శ్యామ్ సుందర్, తదితరులు గురువారం కలిశారు.

(విశ్వంభర, హైదరాబాద్)

## ఆదానీ కోసం దేశాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న మోడీ

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



**విశ్వంభర, హైదరాబాద్:** భారతదేశాన్ని లూటీ చేస్తున్న ఆదానీపై అమెరికాలో నమోదైన అవినీతి, లంచం కేసులో తప్పించడానికే మోడీ ఇటీవల అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. షాపూర్ నగర్ లో జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా మారిందని కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడే కానీ అమెరికాను భారతదేశ పౌరులను సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకుండా ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందని, మోడీ విధానాల వల్ల భారతీయులకు అవమానకరంగా మారిందని దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి మాట్లాడడం సిగ్గు చేటని, ఫామ్ హౌస్ లో ఉండి ప్రజాస్వామ్యం పై చిత్తశుద్ధి లేని కేసీఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తున్నారని ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందని, వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి ఎన్నికల నిర్వహించి ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు కచ్చితంగా పోరాడుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా రానున్న రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామని తెలియజేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వివిఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసుఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, స్వామి, శంకర్, వెంకట్ రెడ్డి, కల్లూరు ధర్మేంద్ర, జె. లక్ష్మీ, మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు సత్య ప్రసాద్, బాలరాజ్, శ్రీనివాస్,లొట్టి ఈశ్వర్, జయచంద్ర, లక్ష్మీనారాయణ,సహదేవ్,నరేంద్ర ప్రసాద్, ప్రమీలా, మాధవి పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**విశ్వంభర, భూపాలపల్లి:** ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఇంటర్ మీడియట్ పరీక్షలు నిర్వహణపై గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ అధికారి, పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పోస్టల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 1820 మంది, ద్వితీయ సంవత్సరం లో1795 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఒకటి, సిట్టింగ్ స్క్వాడ్ 2, జిల్లా పరీక్షల కమిటీ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులు చెక్ లిస్ట్ ప్రకారం నివేదికలు అందచేయాలని తెలిపారు. పరీక్షలు ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో తరలించొద్దని భద్రత మధ్య తరలించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు, అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, కాలిక్యులేటర్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. విద్యార్థులను నిశిత పరిశీలన తదుపరి మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనిమతించాలని అన్నారు. తనిఖీకి వచ్చే అధికారులకు కూడా సెల్ ఫోన్స్ అనుమతి ఉండదని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని సూచించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని అన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా. పరీక్ష వ్రాయడానికి అనువైన వాతావరణంతో పాటు బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంటర్ మీడియట్ అధికారి వెంకన్న, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఆర్టీసీ డిఎం ఇందు, డిఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పోస్టల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, వైద్య ఆరోగ్య శాఖ నుండి డా శ్రీదేవి తదితరులు. పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**విశ్వంభర, మహేశ్వరం:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర కోసం అమరుడైన తెలంగాణ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్య 15 వర్ధంతి సందర్భంగా మహేశ్వరం గేటు దగ్గర ఉన్న సిరిపురం యాదయ్య విగ్రహానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువకిశోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. సమస్త తెలంగాణ ప్రజల హృదయాలను యాదయ్య మరణం కదిలించిందన్నారు. ఉస్మానియా యూనిర్సిటీ ఎన్‌సీసీ గేట్‌కు యాదయ్య పేరు పెట్టాలని పలువురు వ్యక్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ ముదిరాజ్, శివగల్ల యాదయ్య, రాజు నాయక్, అందుగుల సత్యనారాయణ, దంతోజు నరసింహ చారి, శివ, దర్శన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తకు శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జ్ సురభి నవీన్ కుమార్



**విశ్వంభర, కోరుట్ల:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను కేంద్ర బీజేపీ సర్కార్ ప్రకటించింది. రేఖా గుప్తాకు సురభి నవీన్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా ఉన్న సురభినవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఏబీవీపీ మహిళ కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టి బీజేపీ తరఫున తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం మోడీ సర్కార్ స్త్రీలకు ఇస్తున్న గౌరవాన్ని ఎమ్మెల్సీ మహిళా విద్యాధికులతో సంతోషాన్ని పంచుకున్నారు. మహిళలు స్వేచ్ఛ స్వాతంత్రలతో జీవితంలో ఎదగడానికి బీజేపీతోనే సాధ్యమని సురభి నవీన్ కుమార్ తెలిపారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



**విశ్వంభర, హైదరాబాదు:** సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల మహబొగ్ బండార్ కార్యక్రమం అంబర్ పెట్ డివిజన్ న్యూ ప్రేమ్ నగర్ పోచమ్మ గుడి దేవాలయం వద్ద గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ బంజారాల ఆత్మీయ సమ్మేళనాల కోసం వారి పండుగలు, కార్యక్రమాలు నిర్వహించు కోవడం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో బంజారాహిల్స్‌లో బంజారా భవన్ నిర్మించడం జరిగిందని, వారి ఆశయాలకు అభివృద్ధికి ఎల్లప్పుడు తోడుగా ఉంటనని తెలియజేశాడు. బంజారా సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ నేటి ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అంబర్పేట్ కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. బంజారాసేవా సంఘం నాయకులు వీరన్న నాయక్, చక్రు నాయక్, పాల్గొన్నారు.

## యాదయ్యకు ఘన నివాళులు

### తెలంగాణ కోసం ఆత్మార్పణ చేసిన యాదయ్యకు జోహార్లు

**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన 21 ఏళ్ల పసి వయసులో తెలంగాణా సాకారం కోసం భగభగ మండే మంటల్లో ఎర్రటి సూర్యుడిలా తాను జ్వలించి, కోట్లాది మంది ఆకాంక్ష అయిన తెలంగాణా సాదనలో అమరడైన అమరవీరుడు, తమ అమరత్వంతో యావత్ తెలంగాణలో రాష్ట్ర సాదనకై ముందడుగు వేసిన విద్యార్థి అమరుడు సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా నాగారం గ్రామంలో ఆయన సమాధి వద్ద తెలంగాణ ఉద్యమకారులు ఘన నివాళులు అర్పించారు. ఉద్యమకారులు దిద్దిల అశోక్, శివగళ్ళ లావణ్య, పల్నాటి అశోక్, మస్కు సుధాకర్, మహేష్, సంజీవ్ దేశ్ ముక్, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో చిన్నారి ప్రతిభ




**విశ్వంభర, మహబూబాబాద్:** హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన తాండవ కృష్ణ నృత్య అకాడమీ స్టేట్ లెవెల్ పోటీలో స్థానిక మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ నాలుగో తరగతి చదువుతున్న బానోత్ డాలి ఆరాధ్య ద్వితీయ స్థానాన్ని పొందింది. డాలి ఆరాధ్యను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సత్కరించారు. ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ, రజిత మాధవ్, కమ్మగాని కృష్ణమూర్తిలు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ చూపాలని స్కూల్ యాజమాన్యం తెలిపింది. చిన్నారి డాలి ఆరాధ్య యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఆక్రమణ నుంచి భూమిని కాపాడాలి

- కబ్జాకు యత్నించిన వారిపై చర్య తీసుకోవాలి
- అదనపు కలెక్టర్‌కు చిన్న ముప్పారం గ్రామస్తుల వినతి



**విశ్వంభర, ఇనుగుర్తి:** తాత్కాలిక గుడారాలు వేసి పని అయి పోగానే వెళ్ళిపోయి భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ఏకంగా ప్రొక్లైన్ యంత్రంతో భూమిని చదును చేయాలని యత్నించిన వారిని గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ మేరకు అదనపు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లోని ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడే వారి నుంచి కాపాడాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మేంద్రచారి కి ఆ గ్రామస్తుల తోపాటు యాదవ సంఘం సభ్యులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామం నుంచి రాజుల కొత్తపల్లి కి వెళ్లే దారి దోనమండ ఏరియా సమీపంలోని ప్రభుత్వ భూమిలో గత కొన్ని సంవత్సరాల క్రితం స్థానికేతరులైన వడ్డెర కులస్తులు చుట్టుపక్కల ప్రాంతాలలో తాత్కాలికంగా పనులు చేసుకోవడానికి వచ్చారు. ఉండడానికి చిన్న గుడారాలు వేసుకొని వారి పనులు పూర్తిగా గానే వెళ్లిపోయారు. ప్రస్తుతం భూముల విలువ పెరగడంతో సంబంధిత ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో తిరిగి వచ్చి ఆ భూమిని జేసీబీ యంత్రాలతో చదును చేయడానికి ప్రయత్నం చేయడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. కాగా ఆ భూమిని గ్రామ యాదవులు పూర్వం నుంచి స్మశాన వాటిక గా వాడుకుంటున్నారు. అక్రమంగా ఆక్రమించుకోవాలని చూసే వారిపై చర్యలు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకొని స్మశాన వాటిక కట్టించి తమకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ను కోరినట్లు వారు తెలిపారు.

## బడా భీంగల్‌లో ఉద్రిక్తత

- అంబేద్కర్ విగ్రహం ముందు శివాజీ ఫ్లెక్సీ పెట్టడంతో రాజుకున్న వివాదం
- న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన దళిత సంఘాలు





**విశ్వంభర, బాల్కొండ:** నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా మున్నూరు కాపు కులానికి చెందిన (కుమ్మరి, మల్లెల) రెండు సంఘాల సభ్యులు శివాజీ ఫ్లెక్సీ పెట్టడంతో గురువారం ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా ఉన్న ఫ్లెక్సీ తొలగించాలని మాల, మాదిగ కులస్తులు బడా భీంగల్ గ్రామభివృద్ధి కమిటీకి విన్నవించుకున్నారు. మాల మాదిగ కుల సభ్యులు పోలీసులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమాచారమందించారు. పోలీసులు రాగానే ఫ్లెక్సీ తొలగించి, అక్కడే డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నీటి కుండీ నిర్మించాలని పట్టు బట్టి నిర్మాణాన్ని ప్రారంభించారు. పోలీసులు నివారించిన పోలీసులను తోసివేస్తూ నిర్మాణం చేయడంతో పోలీ సులకు, కాపు కులస్తులకు మధ్య పెద్ద తోపులాట జరిగింది. బడా భీంగల్‌లో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన వారిపై భీంగల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ను అవమాన పరిచేలా చేస్తున్నావారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ మాల మాదిగ 500 కుటుంబాల సభ్యులు న్యాయం చేసి దోషులను చట్టపరంగా శిక్షించాలని కోరారు. డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు జరుగుతున్న వివాదం తెలుసుకొని మండల దళిత నాయకులు గడాలా ప్రసాద్, మేకల శ్రీనివాస్, భీమా రవీందర్, బట్టు అనిల్, గట్టు రతన్‌లు మద్దతుగా నిలిచారు. బాల్కొండ నియోజకవర్గం డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఇంచార్జ్ జిన్న జనార్ధన్, భీంగల్ దళితులకు మద్దతు తెలిపి, ఎస్సీలపైకి కాపువారిని రెచ్చగోడు తున్న వారిపై కేసు నమోదు చేయాలనీ సీఐపి.సత్యనారాయణ, ఎస్ఐ జి.మహేష్‌లను కోరారు.

## విద్యార్థులకు షీ టీం పై అవగాహన: పేట ఎస్ఐ శంకర్



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట లోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్ షీటీం బృందంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావంతో సైబర్ నేరాలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయని. ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సాప్, యూట్యూబ్ మొదలైన వాటితో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని వీడియోలను సోషల్ మీడియాతో షేర్ చేయవద్దని, తెలియని వారితో చాటింగ్ చాలా ప్రమాదకరమైందని ఆయన వివరించారు. జిల్లా షీటీం బృందం విజయ్ ప్రమీల విజయ రాణి, మండల విద్యాధికారి వెంకటేశం, విట్టల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండలం వైద్యాధికారులు షర్ఫుద్దీన్, వికాస్‌లు పేర్కొన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా టీబి వ్యాధిగ్రస్తుల కోసం క్యాంపును ఏర్పాటు చేశారు. పెద్ద శంకరంపేట రేగోడు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేకంగా ఎక్స్‌రే తదితర చికిత్సలను చేశారు. వీరితోపాటు ఇతర వ్యాధులకు సంబంధించిన వారికి కూడా పీహెచ్సీలో వైద్యాధికారులు చికిత్సలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబీ సూపర్వైజర్ సాయిలు, పీహెచ్సీ సిబ్బంది వెంకటేశం, యాదయ్య, సాయిలు, రామ్మోహన్, కమల, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ళపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర, మహబూబాబాద్:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగుణంగా సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ లు, ఎం.పి.డి.ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని సంక్షేమ వసతి గృహాలను రానున్న మూడు రోజులు హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ ల సమన్వయంతో విస్తృతంగా సందర్శించి రోజు వారీ నివేదికలను అందజేయాలి.ఇందులో భాగంగా హాస్టళ్ళలో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి వండే భోజనం శుచిగా శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల మెరుగైన బోధనకు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఖచ్చితమైన మెనూ పాటించాలని, నిత్యావసరాల సరుకుల యొక్క నాణ్యతలను పరీక్షించాలని అన్నారు. పారిశుద్ధ్య సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా క్షేమ హాస్టల్స్ విద్యార్థులు 100 శాతం హాజరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులలో వెనుకబడి ఉంటే వారిని గుర్తించి నిపుణులతో ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పించాలన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో చదివే విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు సంక్షేమ హాస్టల్లో మండల స్థాయి సమావేశాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఆదరపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేసే నిత్యవసర సరుకుల ఏజెన్సీ వారితో మాట్లాడి నాణ్యమైన సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ హాస్టళ్ళ స్పెషల్ అధికారులు జడ్పీ సీఈవో పురుషోత్తం డీఆర్డిఓ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఏ డి సర్వే లాండ్స్ అధికారి నరసింహమూర్తి డీ హెచ్ ఓ మరియన్న, డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాం, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, డీఎం సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, మండలాల హాస్టళ్ళ స్పెషల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

### - కలెక్టర్, ఎస్పీ

**విశ్వంభర, జాజిరెడ్డిగూడెం:** ఇసుక అక్రమ రవాణా చేస్తూ కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజాస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం మూసి వాగులోని ఇసుక రీచ్ తుంగగూడెం మన ఇసుక మన వాహం స్యాండ్ రీచ్ లను తనిఖీ చేశారు. మూసి వాగులోని ఇసుకను మంజూరి చేసిన ప్రాజెక్టులకు సక్రమంగా వెళుతుందా జీపీఎస్ ద్వార పరిశీలించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం ను సంబంధిత తహశీల్ ఆఫీస్ మైనింగ్ ఆఫీస్ లో ప్రత్యేకంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఇసుక రీచ్ నుండి పంపే సమయంలో సీసీ కెమెరాల ముందు కొలతలు చేయాలని వెళ్ళేటప్పుడు రిజిష్టరు లో సమయం తేదీ వాహనం నెంబర్లు వివరాలు పోలీస్ రెవిన్యూ మైనింగ్ శాఖలు తనిఖీలు చేయాలని చెప్పారు. రీచ్ లలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం అనుమతులు ఉన్నా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు ఇసుకను తీసుకువెళ్లాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే వెంటనే వారి వాహనాలను సీజ్ చేసి వాహనం యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఒకరితో ప్రేమ.. మరొకరితో పరిణయం



**విశ్వంభర, నాగారం:** గత మూడు సంవత్సరాల నుంచి తనను ప్రేమించి తాను లేకుంటే జీవించలేనని ఎన్నెన్నో మాయమాటలు చెప్పి ప్రేమ ముగ్గులోకి దించి పొమ్మని మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరాటానికి దిగింది. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని తన వెంటపడి యువతిని పలుమార్లు నాగరాజుతో మనం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అని నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా అని కొన్ని డబ్బులు ఖర్చయితాయి అని చెప్పి తన దగ్గరి నుంచి డబ్బులు తీసుకొని, వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో ప్రియుడి ఇంటి ముందు తమకు న్యాయం చేయాలని మౌన పోరాటానికి దిగింది.

## బాసావ్ గుట్ట ఉరుసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** జలపల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ బాసావ్ గుట్ట 759వ ఉరుసు కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని బాబా షర్బుద్దీన్ కు పూలు చదరు సమర్పించారు. ముస్లిం మత పెద్దలు బాబా షర్ఫుద్దీన్ దర్గా సన్నిధిలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ బసవ గుట్ట ఉరుసు శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా అందరూ కూడా బాబాను దర్శిస్తారని కోరిన కోరికలు నెరవేరుస్తారని ప్రజలకు అపారమైన నమ్మకం అని అదేవిధంగా అక్కడ గుట్టపై నివసిస్తున్న ప్రాంత ప్రజలని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అవస్థలు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని గుట్ట ప్రాంతంలో ప్రజలకు కావలసిన సదుపాయాలను అడిగిమరీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన మాజీ కౌన్సిలర్లు, నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల శ్రీరాములును పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



**విశ్వంభర, జనగామ:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, దేవరుప్పల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ నిమ్స్ హాస్పటల్లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా, ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే మెడికల్ సలహాలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమయంలో మనోధైర్యం ఎంతో ముఖ్యం అని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మద్దతుగా ఉండాలని పేర్కొన్నారు.

## కేవీకే ఆధ్వర్యంలో హెచ్.డి.పి.ఎస్ కాటన్ వర్క్ షాప్

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ త్రిపాఠి




**విశ్వంభర, త్రిపురారం:** అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని కేవీకే కంపాసాగర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిలుగా నల్గొండ జిల్లా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ త్రిపాఠి పాల్గొన్నారు. నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారులతో సంభాషించి హెచ్‌డీపీఎస్ కాటన్ గురించి సమాచారాన్ని సేకరించారు. తరువాత ఆమె రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నల్గొండ జిల్లా భవిష్యత్తులో వ్యవసాయ కేంద్రంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే సీజన్‌లో పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఆమె డీ ఏ ఓ ని కోరారు. పి. శ్రావణ్ కుమార్,(డి.ఏ.ఓ), నల్గొండ హెచ్‌డీపీఎస్ కాటన్ గురించి సంక్షిప్త సమాచారం అందించారు. రైతులకు దాని ప్రయోజనాలను వివరించారు. పత్తి మొద్దులను కాల్చడానికి బదులుగా నేలలో చేర్చాలని ఆయన రైతులకు సూచించారు. ఈ పద్ధతి నేల సేంద్రీయ కార్బన్ స్థాయిలను పెంచుతుందని హైలైట్ చేశారు. డాక్టర్. రాజగౌడ్, సీనియర్ సైంటిస్ట్ ఎంటమాలజీ, (హెచ్.ఆర్.ఎస్), మాలేపల్లి వివిధ ఉద్యానవన పంటలు మరియు వాటి ప్రాముఖ్యతపై సంక్షిప్త ప్రజెంటేషన్ ఇచ్చారు. డాక్టర్ ఎన్. లింగయ్య, సీనియర్ సైంటిస్ట్ & హెడ్, ఎఆర్ఎస్, కంపాసాగర్ ఈ ప్రాంతానికి అనువైన వివిధ వరి రకాల అవలోకనాన్ని అందించారు. కేవీకే కంపాసాగర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు పత్తిలో అధిక సాంద్రత కలిగిన మొక్కల పెంపకం వ్యవస్థ (హెచ్డి పి ఎస్) యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. దగ్గరగా ఉండే అంతరం సాంకేతికత, ఏకరీతి కాయ పగిలిపోవడం మరియు యంత్రాల కోత పద్ధతుల ప్రయోజనాలను ఆయన చర్చించారు. సింపోడియల్ శాఖ అభివృద్ధిని పెంచడానికి మరియు మొత్తం పంట పెరుగుదలను మెరుగుపరచడానికి విత్తిన 45 మరియు 75 రోజుల తర్వాత (డి ఏ ఎస్) మొక్కల పెరుగుదల నియంత్రకం (పి.జి.ఆర్) స్ప్రేగా మెపిక్వాట్ క్లోరైడ్ (లీటరుకు 1 మి.లీ.) వేయాలని రైతులకు సూచించారు. యంత్ర విత్తే పద్ధతులపై కూడా ఆయన అంతర్దృష్టులను అందించారు. ఎ. రాములమ్మ, ఎస్ఎంఎస్(మొక్కల రక్షణ)రైతులు తమ పంటలను సమర్థవంతంగా రక్షించుకోవడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తూ, పత్తిలో తెగులు మరియు వ్యాధి నిర్వహణపై సమాచారాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇలా త్రిపాఠి, జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్, నల్గొండ జిల్లా పి.శ్రావణ్ కుమార్, డీఏవో, నల్గొండ డా. రాజాగౌడ్, సీనియర్ సైంటిస్ట్ ఎంటమాలజీ, హెచ్ఆర్ఎస్, మాలేపల్లి డా. ఎన్. లింగయ్య, సీనియర్ సైంటిస్ట్ & హెడ్, ఏ ఆర్ ఎస్, కంపసాగర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, కేవీకే కంపసాగర్ ఎ. రాములమ్మ, ఎస్ఎంఎస్ (మొక్కల రక్షణ)నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు కేవీకే కంపసాగర్ సిబ్బంది తో పాటు ఏఈవోలు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంథొనీస్ ఇన్స్టిట్యూషన్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలు




**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** సెయింట్ ఆంథొనీస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఈ రోజు కొంపల్లిలోని జిబిఆర్ కల్చరల్ క్లబ్లో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గౌరవ అతిథులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల హాజరయ్యారు. ఈ సంస్థ 25 సంవత్సరాలుగా విద్యా రంగంలో చేస్తున్న కృషికి, సమగ్ర అభివృద్ధికి నిదర్శనంగా ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ బాల కిస్టా రెడ్డి హైయర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్, ప్రారంభించారు. వారు విద్యా రంగంలో నాణ్యతను అందించడం మరియు భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలను సృష్టించడంపై సంస్థ యొక్క నిబద్ధతను నొక్కి చెప్పారు. విద్యను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించే ప్రయత్నాలను వివరించారు. శ్రీ జయ ప్రకాశ్ నారాయణ. మాట్లాడుతూ ప్రఖ్యాత ఐఏఎస్ అధికారి, సమగ్ర విద్య యొక్క ప్రాముఖ్యతపై ప్రేరణాత్మకమైన ప్రసంగం చేశారు. విద్యా విజయాలతో పాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని ఆయన నొక్కి చెప్పారు. సెయింట్ ఆంథొనీస్ సంస్థ యొక్క కృషిని ప్రశంసించారు. కె.పి. వివేకానంద ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మహత్తర సాధనకు సెయింట్ ఆంథొనీస్ సంస్థను అభినందించారు. గత 25 సంవత్సరాలుగా విద్యా రంగంలో మరియు సమాజంలో చేస్తున్న కృషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి



**విశ్వంభర, ఆమనగల్లు:** గిరిజన ఆశ్రమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఛైర్మన్ విస్లావత్ లింగ్యా నాయక్ అన్నారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను మరియు కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆ దివాసి ఉమ్మడి జిల్లా కమిటీ ఛైర్మన్ విస్లావత్ లింగ్యానాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కృష్ణనాయక్ తో కలిసి వంట గది, తరగది గదులు, టాయిలెట్ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాఠశాలలలో టాయిలెట్స్ పరిసరాల్లో శుభ్రత లేకపో వడంతో పాటు ప్రహరీ బయటి నుంచి పాములు, క్రిమికీటకాలు రావడంతో విద్యార్థులు భయ భ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. పెంచిన కాస్మోటిక్ ఛార్జీల ప్రకారం నాణ్యమైన వస్తువులను అందించడంతో పాటు రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హలీం, భాస్కర్ నాయక్, శివ నాయక్, శీను, శ్రీధర్ నాయక్, రాజేందర్, హరి, రమేష్ నాయక్, హరి లాల్ ఉన్నారు.



తెలంగాణ మలిదశ అమరవీరుడు సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ సిసి గేట్ (యాదయ్య గేట్ ) వద్ద ఎమ్మెల్సీ ఎల్ రమణ ఘన నివాళులు అర్పించారు.

- విశ్వంభర, హైదరాబాద్

## కుంభమేళాలో ఎంపి వద్దిరాజు దంపతులు



**విశ్వంభర, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా పెనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఎంపీ (రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద్ర విజయ లక్ష్మి దంపతులు గురువారం కుంభమేళాకు హాజరయ్యారు. ప్రయాగ్ రాజ్లోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర పుణ్య స్నానాలను ఆచరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. 144 సంవత్సరాలకు ఒకమారు వచ్చే మహా కుంభమేళా లో పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించడం సంతోషదాయకమన్నారు.

## నూతన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి

నియమిస్తూ సోమవారం రాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటనలను జారీ చేసిన విషయం విదితమే. ఇంతవరకు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న జ్ఞానేశ్‌కు సీఈసీగా పదోన్నతి లభించగా, ఆయన స్థానంలో వివేక్ జోషి ఎలక్షన్ కమిషనర్‌గా వచ్చారు. జోషి అంతకుముందు హరియాణా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఎన్నికల సంఘంలో మరో కమిషనర్‌గా సుఖ్‌బీర్ సింగ్ సంధు కొనసాగుతున్నారు.

రాష్ట్రపతి ముర్ముతో నూతన సీఈసీ భేటీ..


దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గాజ్ఞానేశ్ కుమార్ సీఈసీగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మర్యాదపూర్వకంగా కలిశారు. అయితే ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో ప్రధానంగా భవిష్యత్తు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలు, ఈవీఎం , వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయిల్ వాడకంపై సమీక్ష ఎన్నికల సంస్కరణల తదితర అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం.


కాగా, గత ఏడాది మార్చిలో జ్ఞానేశ్‌ను ఎన్నికల కమిషనర్‌గా నియమించారు. రాజీవ్ కుమార్ పదవి విరమణ పొందటంతో ప్రధాని మోదీ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ జ్ఞానేశ్ కుమార్ పేరును రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సిఫారసు చేసింది. తర్వాత కొన్ని గంటల్లోనే సీఈసీగా జ్ఞానేశ్‌ను నియమిస్తూ రాష్ట్రపతి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జ్ఞానేశ్ కుమార్ 2029 జనవరి 26 వరకు సీఈసీ పదవిలో కొనసాగనున్నారు.కొత్తగా సీఈసీగా నియమితులైన జ్ఞానేశ్ కుమార్ కేరళ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి. ఈయన పార్లమెంటరీ మంత్రిత్వశాఖలో సెక్రటరీగా పనిచేశారు. అమిత్ షా నేతృత్వంలోని సహకార మంత్రిత్వ శాఖలోనూ సెక్రటరీగా పనిచేశారు. 2019లో కేంద్రం ఆర్టికల్ 370ని రద్దు చేసినపుడు జమ్మూకాశ్మీర్ ఇంఛార్జిగా ఉన్నారు.

సీఈసీ, ఈసీ నియామకాలపై సుప్రీంకోర్టు విచారణ వాయిదా..

కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుల నియామకాల కోసం 2023లో తీసుకొచ్చిన చట్టంలోని నిబంధనలను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు బుధవారం వాయిదా వేసింది. హోలీ పండగ సెలవుల అనంతరం ఈ కేసును చేపడతామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం తెలిపింది. సీఈసీ, ఈసీ ఎంపిక కమిటీలో సీజేఐ కూడా ఉండాలన్న సర్వోన్నత న్యాయస్థానం సూచనను 2023 చట్టంలో చేర్చలేదంటూ పిటిషనర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## నలుగురు విద్యార్థుల అదృశ్యం





**విశ్వంభర, హైదరాబాద్:** అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమనగర్ ప్రాంతానికి చెందిన 13 సంవత్సరాల వయసు కలిగిన నలుగురు విద్యార్థులు ఈనెల 19 నుండి కనిపించడం లేదంటూ అంబర్ పేట పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అంబర్ పేట పోలీసులు త్వరలోనే తప్పిపోయిన వారి ఆచూకీ కనుక్కుంటామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ డి. చక్రపాణి, హెచ్ఎండీఏ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జయ ప్రసాద్ మెట్రో టీవీ ఎండీ, హాజరయ్యారు. వారు సెయింట్ ఆంథొనీస్ సంస్థ యొక్క కృషిని ప్రశంసించారు. పుడోటా అరుల్ రాజు, రుద్ర రాజు రామ





కృష్ణ రాజులు హాజరయ్యారు. సుందర్ రాజు మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకల నివేదికను సమర్పించారు. ఇందులో సెయింట్ ఆంథొనీస్ యొక్క విజయాలు, వృద్ధి మరియు భవిష్యత్ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలతో లభించారు.

### కుంభమేళాలో ..

# మహిళలు స్నానం చేస్తున్న వీడియోల విక్రయం!

**ప్రయాగ్‌రాజ్ :** కుంభమేళ సందర్భంగా పవిత్ర త్రివేణి సంగమంలో కోట్ల మంది స్నానాలు చేస్తూ వారి భక్తి శ్రద్ధలు చాటుకుంటున్నారు. ఆడ, మగ తేడా లేకుండా.. పరమేశ్వరుడిపై భక్తిని చాటుకుంటున్నారు. అలాంటి పవిత్ర ప్రదేశంలోనూ కొందరు దుర్మార్గుల చేష్టలు ఆగ్రహాన్ని తెప్పిస్తుంటాయి. అలాంటి ఘటనే యూపీలో వెలుగు చూసింది. సంగమ ప్రదేశంలో స్నానాలు చేస్తున్న ఆడపిల్లలు, యువతులు వీడియోలు సేకరించిన కొందరు దుర్మార్గులు.. ఆ వీడియోలను అమ్మకానికి పెట్టారు. యువతులు స్నానాలు చేస్తున్న వీడియోలు కావాలంటే డబ్బులు కట్టి యాక్సెస్ పొందండి అంటూ.. ఏకంగా సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టారు. దాంతో.. ఈ పిచ్చి పనులపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తం అవుతుండగా.. యూపీ పోలీసులు రంగంలోకి దిగారు.

ఈ విషయమై ఇప్పటికే రెండు సోషల్ మీడియా పేజీలపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. నిందితుల్ని గుర్తించే పనిలో ఉన్నారు. కాగా.. మత సంబంధమైన, ఆధ్యాత్మిక కార్యక్రమానికి చెడు ఉద్దేశ్యాన్ని, తప్పుడు అభిప్రాయాన్ని కలిగించేందుకు కొందరు కావాలని చేస్తున్న ప్రయత్నాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇలాంటి వాళ్లు కొందరు కావాలనే సోషల్ మీడియా నిబంధనల్ని, చట్టాలను దుర్వినియోగం చేస్తున్నట్లుగా చెబుతున్నారు.

యూపీలో నెల రోజులకు పైగా సాగుతున్న ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్నానాలు చేస్తున్న యువతులు వీడియోలతో పాటు, వాళ్లు బట్టలు మార్చుకుంటున్న వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న అకౌంట్లను ఉత్తర్ ప్రదేశ్ సోషల్ మీడియా మానిటరింగ్ బృందాలు గుర్తించినట్లుగా యూపీ పోలీసు ఉన్నతాధికారులు తెలుపుతున్నారు. ఈ వీడియోల ద్వారా మహిళల వ్యక్తిగత గోప్యత, గౌరవానికి భంగం కలిగించినట్లేనని చెబుతున్నారు. అందుకే.. కొత్వాలీ కుంభమేళ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపిన అధికారులు.. చట్టపరమైన చర్యలకు ఉపక్రమించారు.

మొదటగా యువతులు, ఆడవాళ్లకు సంబంధించిన అభ్యంతరకర వీడియోలను అమ్మకానికి పెట్టిన ఓ ఇన్ స్టాగ్రామ్ ఛానెల్ ను గుర్తించిన పోలీసులు.. దానిపై కేసు నమోదు చేశారు. ఆ ఖాతాకు సంబంధించిన పూర్తి వివరాలు కావాలని ఇన్ స్టాగ్రామ్ మాతృసంస్థ అయిన మెటాకు పోలీసులు లేఖ రాశారు. ఆ ఖాతాను ఎవరు నిర్వహిస్తున్నారు, ఎక్కడి నుంచి ఆపరేట్ చేస్తున్నారనే విషయాలు తెలిసిన తర్వాత తమ యాక్షన్ ప్రారంభమవుతుందని పోలీసులు తెలిపారు. నిందితుల్ని అరెస్టు చేసి వారికి కచ్చితంగా జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ ఘటన జరిగిన రెండు రోజులకే టెలీగ్రామ్ ఛానెల్



ద్వారాను ఇలాంటి అభ్యంతరకర వీడియోలను అమ్మకానికి పెట్టినట్లు వెల్లడైంది. దాంతో.. ఈ కేసులపై యూపీ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. తొలుత ఆయా వీడియోలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు.. వాటిని అప్ లోడ్ చేసిన నిందితుల వివరాలు తెలిసిన తర్వాత ముందుకు వెళ్లనున్నారు.

కాగా.. హిందూ భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తప్పుదోవ పట్టించేలా ఎవరు ప్రయత్నించినా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వారి ఆటకట్టించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నట్లుగా తెలిపారు.



## పర్యావరణం, అటవీశాఖలంటే ఇష్టం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విశ్వంభర, అమరావతి :** రాష్ట్రంలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్పగా మార్చడం వల్లే అనేక ఆర్థిక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.

మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన పవన్ వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో జరిగిన కొన్ని ముఖ్యమైన భేటీలకు హాజరుకాలేకపోయానని వెల్లడించారు. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందని తెలిపారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని, నిబద్ధతతో తన మంత్రిత్వ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ద్వారా ప్రధాని మోదీ నాయకత్వంపై నమ్మకం మరింత పెరిగిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకమని తెలిపారు. మోదీ నాయకత్వంలో NDA ప్రభుత్వం దేశమంతా విస్తరిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.



## వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకోవాలి

### - మంత్రి నారా లోకేశ్

**విశ్వంభర, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ విద్యా నమూనాలో భాగంగా పూర్వ విద్యార్థులు, పూర్వ విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్యా, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ పై సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కంప్యూటర్ ల్యాబ్‌లు, స్టెమ్ ల్యాబ్‌లు, పాఠశాల లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

ఉపాధ్యాయులకు ఇప్పుడు 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్‌ను తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులు కేవలం బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వంటి వ్యవస్థను తీసుకురావాలని, క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలు ఏకీకృతం చేసి ఒకే డాష్ బోర్డ్ రూపొందించాలన్నారు.

మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్‌లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలని, ఉపాధ్యాయుల సమయాన్ని విద్యార్థుల కోసం సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ తర్వాత మోడల్ ప్రైమరీ స్కూళ్లను గరిష్టస్థాయిలో ఏర్పాటుచేసి ఒక క్లాస్‌కు ఒక టీచర్‌ను కేటాయించాలని, క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలంలో అన్యమతస్తుల దుకాణాలపై

## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**విశ్వంభర, శ్రీశైలం :** హిందూ దేవాదాయ, ధర్మాదాయ చట్ట పరిధిలోకి వచ్చే ఆలయాల ప్రాంగణాల్లోని దుకాణాల నిర్వహణకు పిలిచే టెండర్లలో హిందూయేతరులు పాల్గొనకూడదని పేర్కొంటూ 2015లో ఏపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.426ని సమర్థిస్తూ హైకోర్టు 2019 సెప్టెంబర్ 27న ఇచ్చిన తీర్పుపై స్టే కొనసాగిస్తూ సుప్రీంకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ శ్రీశైలం దేవస్థానం అధికారులు ఆ జీవో ఆధారంగా మళ్లీ టెండర్లు పిలవడంతో పలువురు దుకాణదారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టులో జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో దేవాదాయశాఖ అధికారులు తప్పు తెలుసుకొని టెండర్లను ముందే ఉపసంహరించుకున్నారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ రాష్ట్ర అధికారులు పదే పదే ఇలాంటి టెండర్లు జారీ చేస్తున్నారని, మూడో సారి ఇలాంటి పొరపాటు చేసినందున భవిష్యత్తులో ఇలా జరగకుండా స్పష్టత నివ్వాలని కోరారు. దీంతో 2020 ఫిబ్రవరి 27న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఉందని, తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు అది కొనసాగుతుందని, జీవో 426 అమలు చేయవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.



# జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేతల మండిపాటు



**విశ్వంభర, అమరావతి :** వల్లభనేని వంశీపై కిడ్నాప్ కేసు అక్రమమంటూ వైఎస్సార్సీపీ అధినేత జగన్ చేసిన విమర్శలకు టీడీపీ ఘాటుగా బదులిచ్చింది. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారు సత్యవర్ధన్‌ను వల్లభనేని వంశీ కిడ్నాప్ చేసి హైదరాబాద్ తీసుకెళ్లారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయంలో సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేశారు. ఈ నెల 11న సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేశారనడానికి ఈ దృశ్యాలే సాక్ష్యమన్నారు. ఓ కిడ్నాపర్‌ను జైలుకు వెళ్లి పరామర్శించిన జగన్ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నేతలు ప్రశ్నించారు.

నేరస్థుడైన జగన్ మరో నేరస్థుడిని సబ్ జైలులో కలిసి కట్టుకథలు బాగా అల్లారని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. నాలుగు కాగితాలు, మరో 4 మైకులు ముందుంటే ఎలాంటి కథలైనా ఆయన అల్లేస్తారని దుయ్యబట్టారు. తాము కక్షసాధింపులకు పాల్పడాలనుకుంటే ఈ ఎనిమిది నెలల్లో ఎవ్వరూ బయట తిరిగేవారు కాదని అన్నారు. గతంలో బూటకపు ఓదార్పు యాత్ర చేసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేడు జైలు యాత్రలు మొదలెట్టారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. పాత జైలు పక్షి మళ్లీ కారాగారానికి వెళ్లి రౌడీలు, గూండాలకు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. వంశీ ఏదో వీర పోరాటం చేస్తే జైలులో పెట్టినట్లుగా జగన్ మాటలు ఉన్నాయని విమర్శించారు.

పరామర్శించడానికి జైలుకెళ్లిన జగన్ కులాల గురించి మాట్లాడటం ఏంటని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన వ్యాఖ్యల్ని వైఎస్సార్సీపీ నేతలు కూడా సమర్థించరని చెప్పారు. వంశీ, కొడాలి నాని లాంటి వారిపై ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సి ఉన్నా తమ ముఖ్యమంత్రి ఒప్పుకోలేదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. వారు చేసిన అరాచకాలు, వాడిన భాషా రాష్ట్రంలో ఏ ఒక్కరూ మర్చిపోరని పేర్కొన్నారు. కక్ష సాధింపులు తమకు తెలియదు కాబట్టే వైఎస్సార్సీపీ నేతలు ఇంకా ఆమాత్రం రోడ్లపై తిరుగుతున్నారని వ్యాఖ్యానించారు.

వృత్తి ధర్మం నిర్వహిస్తున్న పోలీసులను బెదిరించడం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సమంజసం కాదని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు. జైలుకు వెళ్లి వల్లభనేని వంశీని పరామర్శించిన జగన్ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారన టీడీపీ నేత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి ప్రశ్నించారు. దళిత యువకుడు సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేసినట్లు సీసీ ఫుటేజీతో తాము రుజువు చేశామని దీనిపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

జగన్‌కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బహిరంగ లేఖ రాశారు. దోపిడీదారు వల్లభనేని వంశీతో ములాఖాత్‌పై ఆయన జవాబివ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచిన నేరస్థుడికి పరామర్శ ఎందుకని ప్రశ్నించారు. దళిత ఉద్యోగి సత్యవర్ధన్‌ను హత్య చేస్తానని బెదిరించిన వంశీని ఎలా పరామర్శిస్తారని చెప్పారు. మొత్తం 10 ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖను వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి పంపించారు.

వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘాటుగా స్పందించారు. పోలీసుల టోపీలపై సింహం గుర్తులు ఉంటాయని ఆయన తెలుసుకున్నందుకు అభినందిస్తున్నానని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పోలీసు యంత్రాంగాన్ని సొంత సైన్యంలా వాడుకున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికే వారిని ఉపయోగించుకున్నారని విమర్శించారు. ఇప్పుడు పోలీసుల టోపీలపై సింహం బొమ్మలు ఉంటాయని, వాటిని గౌరవించాలని జగన్ హితవు పలకడం విడ్డూరంగా ఉందన్నారు.

# ఏపీలో రూ.25 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా అడుగులు: మంత్రి కందుల దుర్గేశ్

**విశ్వంభర, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, రానున్న ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ 2025 (ఎస్ఏటీటీఈ)లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పర్యాటక రంగంలో ఉత్తేజం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిందని, తద్వారా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి కూడా వర్తిస్తాయని తెలిపారు.



ఏపీలో పర్యాటక అభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీ 202429ని తీసుకువచ్చామని వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్‌లు, యాంకర్ హబ్‌లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన వంటి విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు.

జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, ఫిల్మ్ టూరిజంను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. పర్యాటక రంగం ద్వారా 15 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఆహ్లాదంగా ఉంటూ ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేశ్ అన్నారు.

# ఏపీని జగన్ అప్పులకుప్పగా మార్చాడు


### అందుకే ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి: పవన్ కల్యాణ్



**విశ్వంభర, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్పగా మార్చడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల నేతలు సమన్వయంతో కలిసి ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు. వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో తాను కొన్ని సమావేశాలకు హాజరు కాలేకపోయానని తెలిపారు. తనకు ఇప్పటికీ వెన్ను నొప్పి బాధిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. అప్పులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమని పవన్ కల్యాణ్ తెలిపారు. తన మంత్రిత్వ శాఖ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

## విహార యాత్రలో విషాదం

### తుంగభద్రలో గల్లంతైన మహిళా డాక్టర్ మృతి



**విశ్వంభర, బెంగుళూరు :** సరదాగా విహారయాత్రకు వెళ్లిన వైద్యుల బృందంలో విషాదం చోటుచేసుకుంది. తుంగభద్రలో దూకి ఈత కొట్టే క్రమంలో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అనన్యరావు (27) మృతిచెందారు. నదిలో నుంచి రెస్క్యూ టీమ్ తాజాగా ఆమె మృతదేహాన్ని బయటకు తీశారు. దీంతో, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

వివరాల ప్రకారం.. డాక్టర్ అనన్యరావు, మరో ఇద్దరు స్నేహితులు సాత్విన్, హాషితలతో కలిసి హంపీ టూర్‌కి వచ్చారు. స్మారకాలను వీక్షించి మంగళవారం రాత్రి సణాపుర గ్రామంలోని ఓ అతిథి గృహంలో బస చేశారు. బుధవారం మధ్యాహ్నం ఈత కొట్టడానికి తుంగభద్ర నది వద్దకు వెళ్లారు. అనంతరం, సుమారు 25 అడుగుల ఎత్తు గల బండరాయి నుంచి అనన్యరావు నీటిలో దూకి ఈత కొట్టాలనుకుంది.

దీంతో, రాళ్ల పైనుంచి నీటిలో దూకెసింది. నీటిలో కాసేపు ఈత కొట్టిన అనన్య.. కాసేపటికే నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయింది. ఈ క్రమంలో అనన్య కాపాడేందుకు స్నేహితులు ప్రయత్నించారు. కానీ, వారి ప్రయత్నం ఫలించలేదు. ఇక, ఈ ప్రదేశంలో తుంగభద్ర రాతి గుహల్లో ప్రవహిస్తూ ఉంటుంది. యువతి ఈ గుహల్లో చిక్కుకు పోయింటారని పోలీసులు అనుమానించారు. దీంతో గంగావతి గ్రామీణ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. స్థానిక గజ ఈతగాళ్లు, అగ్నిమాపకదళం సాయంత్రం వరకు ప్రయత్నించినా ఆమె జాడ కనిపించలేదు. గురువారం ఉదయం అనన్యరావు మృతదేహాన్ని బయటకు తీశారు. దీంతో, అనన్య కుటుంబ సభ్యులు, స్నేహితులు బోరున విలపిస్తున్నారు. ఇక, అనన్య నదిలో దూకిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు.. అనన్యరావు తండ్రి డా.మోహన్‌రావు అని, ఆమె వీకేసీ ఆస్పత్రిలో వైద్యురాలని తెలిసింది.

## ఇండియాలో ఎలాన్ మస్క్ ప్రణాళికలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్ :** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన దిగ్గజ ఈవీ కంపెనీ టెస్లా భారత్ లో అడుగు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇక్కడ వాహనాల తయారీ యూనిట్ ను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తోంది. ఇండియాలో షోరూంల ఏర్పాటుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ లో ఫ్యాక్టరీ పెట్టాలన్న మస్క్ నిర్ణయం అన్యాయమని అన్నారు. మస్క్ పక్కన ఉండగానే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ట్రంప్, మస్క్ ఇద్దరూ కలిసి ఫాక్స్ న్యూస్ కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా భారత్ లోకి టెస్లా ఎంట్రీ ప్రణాళికలపై ట్రంప్ మాట్లాడుతూ... తమ దేశాన్ని వాడుకోవడానికి ప్రపంచంలోని ప్రతి దేశం ప్రయత్నిస్తోందని అన్నారు. సుంకాలతో తమ నుంచి లబ్ధి పొందాలని భావిస్తున్నారని చెప్పారు. దీంతో, ఎలాన్ మస్క్ తన కార్లను అమ్ముకోవడం కష్టతరంగా మారుతోందని అన్నారు. దీనికి ఉదాహరణ ఇండియానే అని... ఇబ్బందుల నుంచి బయటపడేందుకు ఆయన భారత్ లో ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటున్నారని చెప్పారు. మస్క్ వరకు ఇది మంచి నిర్ణయమే కావచ్చుని... కానీ అమెరికా పరంగా చూస్తే ఇది అన్యాయమైన నిర్ణయమని తెలిపారు.

## అమెరికాలో ఢీకొన్న రెండు విమానాలు

### ప్రమాదంలో ఇద్దరి మృతి

**ఆరిజోనా :** అగ్రరాజ్యం అమెరికాకు ఏమైంది? గతానికి భిన్నంగా ఇటీవల కాలంలో తరచూ విమాన ప్రమాదాలు అమెరికాలో చోటు చేసుకుంటున్నాయి. వరుస పెట్టి మరీ జరుగుతున్న ఈ ప్రమాదాలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. తాజాగా మరో రెండు విమానాలు ప్రమాదానికి గురయ్యాయి. ఆరిజోనా రాష్ట్రంలో రెండు చిన్న విమానాలు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు మృతిచెందారు. బుధవారం ఉదయం (స్థానిక కాలమానం ప్రకారం) టస్కాన్ శివార్లలోని మారానా రీజినల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో రెండు చిన్న విమానాలు ఢీకొని నేలకూలాయని ఫెడరల్ ఎయిర్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. దీంతో ఆ భారీగా మంటలు ఎగసిపడ్డాయని చెప్పారు. ఈ ప్రమాదంలో రెండు విమానాల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు మరణించారని తెలిపారు. గత నెల రోజుల్లో అమెరికాలో ఇది ఐదో విమాన ప్రమాదం.

జనవరిలో వాషింగ్టన్ సమీపంలో మిలిటరీ హెలికాప్టర్‌ను అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో 67 మంది మరణించారు. ఈ నెల మొదటివారంలో ఫిలడెల్ఫియాలో ఓ విమానం ఇండ్లపై కూలిపోయింది. దీంతో ఆరుగురు మరణించారు. గతవారం ఆరిజోనాలో లియర్‌జెట్ 35ఏ విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి జారి ర్యాంప్‌పై ఉన్న బిజినెస్ జెన్ ఢీకొట్టింది. స్కాట్‌డేల్ ఎయిర్‌పోర్డ్‌లో జరిగిన ఈ ఘటనలో ఒకరు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారు. ఇక రెండు రోజుల క్రితం ఫిలడెల్ఫియాలో మెడికల్ ట్రాన్స్‌పోర్ట్ జెట్ విమానం కుప్పకూలడంతో ఏడుగురు మరణించగా, 19 మంది గాయపడ్డారు. కాగా, ఈ నెల 18న అమెరికా నుంచి కెనడా రాజధాని టొరంటోకు వెళ్తున్న విమానం రన్‌వేపై జారిపడిన విషయం తెలిసిందే. దీంతో ఒకరు మృతిచెందారు.



## ట్రైనర్ నిర్లక్ష్యం..
# 17 ఏళ్ల వెయిట్ లిఫ్టర్ మృతి!

**క్రీడావిభాగం :** ట్రైనర్ నిర్లక్ష్యం కారణంగా ఓ యువ మహిళా వెయిట్ లిఫ్టర్ మృతి చెందింది. ఈ అనూహ్య ఘటన రాజస్థాన్‌లోని బికనీర్‌లో చోటు చేసుకుంది. ఈ సంఘటన యావత్ క్రీడా లోకాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బికనీర్‌కు చెందిన యష్తికా ఆచార్య అనే 17 ఎళ్ల అమ్మాయి.. వెయిట్ లిఫ్టర్‌గా కెరీర్‌ను ఎంచుకుంది. జూనియర్ నేషనల్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ సాధించి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు రేపింది. విశ్వక్రీడల్లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించి పతకాలు సాధించాలని కలలు కన్నది.

ఆమె ప్రతిభను చూసిన జనాలు కూడా గొప్ప వెయిట్ లిఫ్టర్ అవుతుందని భావించారు. కానీ ట్రైనర్ నిర్లక్ష్యం ఆమె ప్రాణాలను బలిగొన్నది. భారత స్టార్ వెయిట్ లిఫ్టర్‌గా ఎదగాలనుకున్న ఆ టీనేజర్ ప్రయాణం మధ్యలోనే ఆగిపోయింది. యష్తికా జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తూ ట్రైనర్ నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయింది. రోజువారి ప్రాక్టీస్‌లో భాగంగా 270 కిలోల బరువు ఎత్తే ప్రయత్నంలో బ్యాలెన్స్ కోల్పోవడంతో స్క్వాట్ రాడ్ జారి ఆమె మెడపై పడింది. దాంతో ఆమె మెడలు విరిగి ప్రాణాలను కోల్పోయింది. ఆమె వెనకాలే ట్రైనర్, పక్కనే ఇతర లిఫ్టర్లు ఉన్నా కూడా ఏం చేయలేకపోయారు.

ఈ వీడియోను చూసిన నెటిజన్లు సదరు ట్రైనర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. యష్తికా మరణానికి అతనే కారణమని మండిపడుతున్నారు. యష్తికా అకాల మరణంపై క్రీడా ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అనుభవం, నైపుణ్యం కలిగిన ట్రైనర్ల వద్దే శిక్షణ తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ప్రజాసేవయే ముఖ్యం : బొడ్డు బాబురావు



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రజా సేవ చేసుకోవడం తనకెంతో ముఖ్యమని డాక్టరేట్ సేవా రత్న అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు అన్నారు. మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో రాణించిన వారికి గజమాలను వేసి శాలువాతో సత్కరించి అవార్డ్ మెమెంటోలను పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేసి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సారస్వత పరిషత్ పలు సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయమని కొనియాదారు. ఇక్కడ ఎంతో మంది శిక్షణను పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. సమాజంలో అందరి మన్ననలు పొందాలంటే నేను అనుకోకుండా మనం అనుకుంటే ప్రపంచమంతా ఒక్కటిగా కనపడుతుందని పలువురు తెలిపారు. అనంతరం సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు బాబురావు మాట్లాడుతూ డాక్టరేట్ సేవారత్న అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తను చేసిన కార్యక్రమాలకు మనం ఫౌండేషన్ వారు గుర్తించి ఈ అవార్డులను ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా నేను అవార్డు తీసుకోవడం గొప్ప కాదు నా పైన బాధ్యతాయుతాన్ని గుర్తు చేసిందని కొనియాడారు. మరిన్ని సేవా కార్యక్రమాలను ప్రజలకు చేస్తానని అన్నారు.





తెలంగాణ మలిదశ అమరవీరుడు సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ సిసి గేట్ (యాదయ్య గేట్ ) వద్ద ఓయూ జేఏసీ నేత ఏనుగంటి రాజు నేత ఘన నివాళులు అర్పించారు.
- విశ్వంభర, ఉస్మానియా యూనివర్సిటీ



తెలంగాణ మలిదశ అమరవీరుడు సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ సిసి గేట్ (యాదయ్య గేట్ ) వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం ఘనంగా ఉద్యమ నివాళులు అర్పించారు.
- విశ్వంభర, ఉస్మానియా యూనివర్సిటీ

### శుభ్‌మన్ గిల్ సూపర్ సెంచరీ
# బంగ్లాపై భారత్ ఘన విజయం

**దుబాయి :** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్ వేటను టీమిండియా ఘనంగా ఆరంభించింది. గురువారం బంగ్లాదేశ్‌తో ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బౌలింగ్‌లో మహమ్మద్ షమీ 5 వికెట్లతో నిప్పులు చెరగగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్ శతక్కొట్టాడు. మిగతా బ్యాటర్లు విఫలమైనా.. ఆఖరివరకు క్రీజులో నిల్చొని విజయాన్నందించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 49.4 ఓవర్లలో 228 పరుగులకు కుప్పకూలింది. టౌహిడ్ హృదయ్(118 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 100) సెంచరీతో రాణించగా.. జాకెర్ అలీ(114 బంతుల్లో 4 ఫోర్లతో 68) హాఫ్ సెంచరీతో అతనికి అండగా నిలిచాడు. భారత బౌలర్లలో మహమ్మద్ షమీ(5/53) ఐదు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా.. హర్షిత్ రానా(3/31) మూడు, అక్షర్ పటేల్(2/43) రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 46.3 ఓవర్లలో 4 వికెట్లకు 231 పరుగులు చేసి గెలుపొందింది. శుభ్‌మన్ గిల్(129 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 101 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రోహిత్ శర్మ(36 బంతుల్లో 7 ఫోర్లతో 41), కేఎల్ రాహుల్(47 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్ రెండు వికెట్లు తీయగా.. టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్ తలో వికెట్ పడగొట్టారు.





**అదిరిపోయే ఆరంభం..**

సాధారణ లక్ష్యచేధనకు దిగిన భారత జట్టుకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభంలో కాస్త ఆచితూచి ఆడినా..ఆ తర్వాత వరుస బౌండరీలతో విరుచుకుపడ్డారు. తంజిమ్ హసన్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ కొట్టిన పుల్ షాట్ సిక్సర్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. దూకుడుగా ఆడే క్రమంలో టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ ఔటయ్యాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.


**శుభ్‌మన్ గిల్ సెంచరీ..**

పవర్ ప్లే అనంతరం భారత పరుగుల వేగం తగ్గింది. పిచ్ నెమ్మదిగా మారడంతో విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ పరుగులు చేసేందుకు ఇబ్బంది పడ్డారు. కోహ్లీ అయితే 35వ బంతిని బౌండరీకి తరలించాడు. ఆ వెంటనే లెఫ్టార్మ్ స్పిన్నర్ రిషద్ హొస్సేన్ బౌలింగ్‌లో కోహ్లీ(22) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి అయ్యర్ రాగా.. శుభ్‌మన్ గిల్ 69 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేగంగా పరుగులు చేయాలనే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్(15), అక్షర్ పటేల్(8) ఔటయ్యారు. కేఎల్ రాహుల్‌తో కలిసి ఆచితూచి ఆడిన శుభ్‌మన్ గిల్ 125 బంతుల్లో సెంచరీ సాధించడంతో పాటు విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను జకేర్ అలీ నేలపాలు చేయడం టీమిండియాకు కలిసొచ్చింది. సిక్సర్‌తో రాహుల్ ఈ మ్యాచ్‌ను ముగించడం విశేషం.

## తెలంగాణ పదంతో కేసీఆర్ కుటుంబం పదేళ్ల దోపిడీ

**తమ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సహకారం అందిస్తుంది : మధుయాష్కీ గౌడ్**

**కొత్తపేటలో తెలంగాణ అమరవీరుడు యాదయ్య విగ్రహానికి నివాళులర్పించిన మధుయాష్కీ గౌడ్**



**విశ్వంభర, హైదరాబాద్ :** ఎంతోమంది అమరుల త్యాగంతో ఏర్పడిన తెలంగాణ లో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమరవీరుల కుటుంబాలను అన్యాయం జరిగిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానంతో అమరుడైన సిరిపురం యాదయ్య వర్ధంతిని పురస్కరించుకొని కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధుయాష్కీ గౌడ్ హాజరై, యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ పదాన్ని ఉపయోగించుకొని కెసిఆర్ కుటుంబం రాజకీయంగా ఎదిగిందే తప్పా, అమరవీరుల కుటుంబాలకు చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. తెలంగాణ కోసం ఉద్యమించిన గద్దర్, పాశం యాదగిరి, జయరాజ్ తదితర ఎంతోమంది ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ స్థలం, ఆర్థిక సహాయం అందించిందన్నారు. మిగతా వారి కూడా దశల వారిగా సహకారం అందించేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రకటన వెలువడిన అనంతరం ఆంధ్ర ప్రాంత నాయకులు అడ్డుపడడంతో ఏర్పడిన గందరగోళం నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటు ఆలస్యం అవుతుందన్న ఆవేదన విద్యార్థి, యువకుల్లో బలంగా ఏర్పడిందన్నారు. ఈ క్రమంలోనే సిరిపురం యాదయ్య లాంటి వారు ఆత్మబలి దానాలకు పాల్పడ్డారన్నారు. కానీ పార్లమెంట్ సభ్యుడిగా తాను, మిగతా ఎంపీలు కూడా సోనియా గాంధీ కి తెలంగాణ ఆవశ్యకతను, తెలంగాణలో జరుగుతున్న ఆత్మబలిదానాలను వివరించి, తెలంగాణ ఏర్పాటు చేయాలని బలంగా వాదన వినిపించామన్నారు. ఈ క్రమంలో తల్లిగా తన బిడ్డలను కాపాడుకోవాలన్న సదుద్దేశంతో, ప్రజల ఆకాంక్షలను గుర్తించి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని మధుయాష్కీ వివరించారు.ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఈ విషయంలో తాను చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. వచ్చింది కేవలం తెలంగాణ మాత్రమేనని సంపూర్ణ సామాజిక తెలంగాణ కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , కాంగ్రెస్ నేత బేర బాలకిషన్, కార్యక్రమ నిర్వాహకులు సిలివేరు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, కుట్ల నర్సింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, నాయకులు దేరంగుల కృష్ణ, దాము మహేందర్ యాదవ్, సామ మహేశ్వర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, దుర్గా రెడ్డి, అంతటి శ్రీనివాస్ గౌడ్, పట్టపర్ల సాయికుమార్ గౌడ్, తోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో
# 8 మంది ఐఏఎస్‌ల బదిలీ




**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సహకార కమిషనర్, మార్కెటింగ్ డైరెక్టర్‌గా కె.సురేంద్రమోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆరోగ్యశ్రీ సీఈవో ఎల్. శివకుమార్‌ను జీఏడీలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

- **ఆరోగ్యశ్రీ సీఈవోగా ఆర్.వి.కర్ణన్‌కు అదనపు బాధ్యతలు**
- **వాణిజ్య పన్నుల డైరెక్టర్‌గా కె.హరిత నియామకం**
- **విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు**
- **తెలంగాణ ఫుడ్స్ ఎండీగా కె.చంద్రశేఖర్‌రెడ్డికి అదనపు బాధ్యతలు**
- **వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నారాయణపేట అదనపు కలెక్టర్‌గా బదిలీ**
- **టెక్స్‌టైల్స్, హ్యాండ్లూమ్స్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి మాతృ సంస్థకు బదిలీ**

## చేపలు పడుతూ
# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి




**విశ్వంభర, నెల్లికుదురు:** ఆకేరువాగులో కరెంటుతో చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మేచరాజుపల్లి శివారు పడమటి గడ్డ తండా కు చెందిన జాటోతు రెడ్య(27) అదే తండా కు చెందిన ధరంసోతు రెడ్య, ధరంసోతు బీకు, గుగులోతు రాజు, గుగులోతు సోముల, గుగులోతు మోహన్, బాధావతు తిరుమలేష్, జాటోతు నరసింహ, జాటోతు నానులతో కలిసి మేచరాజు పల్లి శివారు ఆకేరువాగు లో కరెంటుతో చేపలు పట్టడానికి గురువారం వెళ్లారు. ఈ క్రమంలో రెడ్యా చేపలు పడుతుండగా కరెంటు సప్లై జరిగి విద్యుత్ షాక్ కు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే తొర్రూర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుని భార్య మమత ఫిర్యాదు మేరకుఎనిమిది మందిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఓటీటీ, సామాజిక మాధ్యమాలకు కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ :** 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది.

'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలి' అని ఆ ప్రకటనలో పేర్కొంది.




ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది.

## రాజలింగమూర్తి హత్యపై
# తెలంగాణ సీఎంవో ఆరా



**విశ్వంభర, హైదరాబాద్:** మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి భారాస ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీసింది. ఈ హత్యకు గల కారణాలపై నిఘా వర్గాల నుంచి సమాచారం కోరింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సీఎంవో అధికారులు వివరాలు సేకరించారు.రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం తన స్వగ్రామం జంగేడు శివారు పక్కీరుగడ్డలో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి రాజలింగమూర్తి వెళ్లారు. ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదురుగా నలుగురు నుంచి ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు మంకీ క్యాపులు ధరించి ఆయన్ను చుట్టుముట్టారు. ఒక్కసారిగా కత్తులు, గొడ్డళ్లతో నరికారు. స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## ఎన్టీఆర్ - నీల్ ప్రాజెక్ట్..
# సమరం మొదలైంది

**హైదరాబాద్:** ఎన్టీఆర్ , దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. గతేడాదిలో ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగినప్పటికీ చిత్రీకరణ మాత్రం జరగలేదు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.''భారతీయ సినిమా చరిత్రలో ఒక మార్క్‌ని క్రియేట్ చేసేలా ఈ మట్టి ఎట్టకేలకు తన పాలనను స్వాగతించింది. ఎన్టీఆర్ - నీల్ సినిమా అధికారికంగా మొదలైంది. ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త యాక్షన్, వినోదం సిద్ధమవుతోంది'' అని టీమ్ పేర్కొంది. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోని సైతం పంచుకుంది. ఇందులో నీల్ యాక్షన్ సన్నివేశాన్ని డైరెక్ట్ చేస్తూ కనిపించారు. ఎన్టీఆర్ ఇంకా ఈ చిత్రీకరణలో భాగం కాలేదని సమాచారం. త్వరలోనే ఆయన సెట్‌లోకి అడుగుపెడతారని టాక్.ఎన్టీఆర్ 31వ ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధమవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. మలయాళ యువ హీరో టొవినో థామస్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.



## ఆ రెండు భాషల్లో పాటలు
# పాడటం కష్టం
## శ్రేయాఘోషల్



సినిమాల్లో పాటలతోనే కాకుండా వరుస లైవ్ మ్యూజికల్ కాన్సర్ట్‌స్‌తో సంగీత ప్రియులను అలరిస్తున్నారు ప్రముఖ గాయని శ్రేయాఘోషల్. గతేడాది నవంబర్‌లో హైదరాబాద్ వేదికగా తన బృందంతో కలిసి లైవ్ కాన్సర్ట్ నిర్వహించిన ఆమె త్వరలో చెన్నై, కోయంబత్తూర్‌లో జరగనున్న ఈవెంట్స్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా చెన్నైలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆమె పాల్గొన్నారు. మ్యూజిక్ అంటే తనకెంతో ఇష్టమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులు తన పాటలను విశేషంగా ఆదరించడం సంతోషంగా ఉందని చెప్పారు. మిగిలిన అన్ని భాషలతో పోలిస్తే మలయాళం, తమిళంలో పాటలు పాడటమే తనకు ఒకింత కష్టంగా ఉంటుందని తెలిపారు. ఆయా భాషల్లో పాటలు పాడేందుకు కాస్త ఎక్కువగా సమయం తీసుకుంటానని అన్నారు. అనంతరం ఆమె అభిమానుల కోసం 'మున్బే వా ఎన్ అన్బే వా' పాటను ఆలపించారు. చెన్నై వేదికగా మార్చి 1వ తేదీన, కోయంబత్తూర్‌లో మార్చి 15న ఆమె కాన్సర్ట్ జరగనుంది.'సరిగమ' విజేతగా కెరీర్‌ను ఆరంభించిన శ్రేయాఘోషల్ హిందీ, బెంగాలీ, పంజాబీతోపాటు దక్షిణాది భాషల్లోనూ ఎన్నో పాటలు ఆలపించారు. బాలీవుడ్‌లో తెరకెక్కిన ఎన్నో చిత్రాల్లో తన పాటలతో ప్రేక్షకుల్ని అలరించారు. 'దేవదాస్', '3 ఇడియట్స్', 'దిల్లీ 6', 'దబాంగ్', 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్', 'రామ్‌లీలా', 'ఆషికీ-2', 'క్రిష్', 'భాఘి-2', 'పద్మావత్' , 'దో పత్తీ', 'బేబీ జాన్' చిత్రాల్లో ఆమె పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కేవలం బాలీవుడ్‌లోనే కాకుండా దక్షిణాది భాషల్లో సైతం శ్రేయా తన స్వరాన్ని వినిపించారు. తమిళంలో ఆమె ఆలపించిన 'మున్బే వా', 'అన్ పేరై సొల్లుం', 'అమ్మడి అమ్మడి' వంటి పాటలు విశేషంగా అలరించాయి.

## నేరుగా ఓటీటీలోకి.. సైఫ్ అలీఖాన్
# తనయుడి ఫస్ట్ మూవీ



బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీ ఖాన్ తెరంగేట్రానికి రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఆయన హీరోగా రూపొందిన 'నాదానియన్' నేరుగా ఓటీటీలోనే విడుదలవుతుంది. ఈ మూవీ 'నెట్‌ఫ్లిక్స్'లో మార్చి 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ వివరాలు ప్రకటిస్తూ సదరు ఓటీటీ సంస్థ స్పెషల్ వీడియో విడుదల చేసింది. క్లాస్‌రూమ్‌కి సంబంధించిన సన్నివేశమది. రొటీన్‌కు భిన్నంగా ప్రేమంటే ఏంటో చెప్పమని లెక్చరర్ అడిగితే.. హీరో తనదైన శైలిలో వివరిస్తాడు. అతడి మాటలకు హీరోయిన్ ఆకర్షితమవుతుంది.బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీ ఖాన్ తెరంగేట్రానికి రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఆయన హీరోగా రూపొందిన 'నాదానియన్' (నేరుగా ఓటీటీలోనే విడుదలవుతుంది. ఈ మూవీ 'నెట్‌ఫ్లిక్స్' లో మార్చి 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ వివరాలు ప్రకటిస్తూ సదరు ఓటీటీ సంస్థ స్పెషల్ వీడియో విడుదల చేసింది. క్లాస్‌రూమ్‌కి సంబంధించిన సన్నివేశమది. రొటీన్‌కు భిన్నంగా ప్రేమంటే ఏంటో చెప్పమని లెక్చరర్ అడిగితే.. హీరో తనదైన శైలిలో వివరిస్తాడు. అతడి మాటలకు హీరోయిన్ ఆకర్షితమవుతుంది.

# తాప్సీ మీదే అందరి ఫోకస్.. నేనెంతో బాధపడ్డా

ముంబయి: 'పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తెలిపారు. ముఖ్యంగా గుర్తింపు విషయంలో తాను బాధపడినట్లు చెప్పారు. చిత్రీకరణ, ప్రమోషన్స్.. ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని అన్నారు. అమితాబ్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని చెప్పారు.''ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులందరినీ ఒకేలా ట్రీట్ చేస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా. ఈ సినిమా రచయిత సూజిత్ నా బాధను అర్థం చేసుకున్నారు. ''బాధపడకు.. సినిమా పూర్తి కానివ్వు. నీకు రావాల్సిన గుర్తింపు వస్తుందిలే'' అని ధైర్యం చెప్పారు. ప్రమోషన్స్‌లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదుర్కొన్నా. అందరూ తాప్సీ పైనే ఫోకస్ పెట్టేవాళ్లు. ఇదంతా పీఆర్ స్ట్రాటజీ అని అర్థం చేసుకోవడానికి నాకు చాలా సమయం పట్టింది. ఎందుకంటే పీఆర్‌కు నేను దూరం. నా వర్క్‌పై నాకు పూర్తి నమ్మకం. ప్రేక్షకులు తప్పకుండా నన్ను ఆదరిస్తారని నమ్మా. ఆ సినిమా తర్వాత పీఆర్ గేమ్‌పై ఫోకస్ పెట్టా'' అని కీర్తి తెలిపారు. ఢిల్లీలో ముగ్గురమ్మాయిలకు ఎదురైన చేదు సంఘటన నేపథ్యంలో సాగే కథతో దర్శకుడు అనిరుద్ధారాయ్ తెరకెక్కించిన చిత్రం 'పింక్'. 2016లో ఇది విడుదలైంది. మంచి వసూళ్లతోపాటు అవార్డులూ దక్కించుకుంది. 'బెస్ట్ ఫిల్మ్ ఆన్ సోషల్ ఇష్యూస్' కేటగిరీలో జాతీయ పురస్కారం కైవసం చేసుకుంది. తమిళ్‌లో 'నేర్కొండ పార్వై' (అజిత్ హీరో), తెలుగులో 'వకీల్‌సాబ్' (పవన్ కల్యాణ్ హీరో) టైటిళ్లతో రీమేక్ అయి దక్షిణాది ప్రేక్షకులనూ ఆలోచింపజేసింది చిత్రం.

### మెడికల్ కాలేజ్ టాపర్..
## బాస్కెట్ బాల్ ఛాంపియన్ ఈ ఛావా నటుడు

ప్రస్తుతం భారతీయ సినిమాలో హాట్‌టాపిక్ 'ఛావా' . శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ నటనకు సినీ అభిమానులు ఫిదా అవుతున్నారు. యేసుబాయి, ఔరంగజేబు పాత్రలు పోషించిన రష్మిక, అక్షయ్ ఖన్నాల నటననూ మెచ్చుకుంటున్నారు. ఇక ఇందులో కవి కలాష్ పాత్రలో నటించి మెప్పించారు వినీత్ కుమార్ . శంభాజీతో పాటు, కవి కలాష్‌ను మొగల్ సేనలు బంధిస్తాయి. ఆ తర్వాత హింసించి చంపుతాయి. ముఖ్యంగా క్లైమాక్స్ శంభాజీ, కవి కలాష్‌ల మధ్య జరిగే సంభాషణ భావోద్వేగానికి గురి చేస్తుంది. మరి అలాంటి ముఖ్యమైన పాత్ర పోషించిన వ్యక్తి గురించి ఈ ఆసక్తికర విషయాలు తెలుసా? వినీత్ కుమార్ సింగ్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జన్మించాడు. తండ్రి గణిత శాస్త్రజ్ఞుడు. చిన్నప్పటి నుంచి బాస్కెట్ బాల్ ఆటగాడైన వినీత్ జాతీయ స్థాయిలో క్రీడాకారుడిగానూ మెరిశాడు.కంబైన్డ్ ప్రీ మెడికల్ టెస్ట్ (సీపీఎంటీ) క్వాలిఫై అవడమే కాదు, మెడికల్ కాలేజ్ టాపర్‌గానూ నిలిచాడు.ఆర్‌ఏ పొద్దార్ ఆయుర్వేద మెడికల్ కాలేజ్ నుంచి బ్యాచ్‌లర్ ఆఫ్ ఆయుర్వేద, మెడిసన్ అండ్ సర్జరీ పూర్తి చేశాడు. గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పటల్ నాగ్‌పూర్‌లో ఎండీ చేశారు.2002లో సంజయ్‌దత్ నటించిన 'పితః' వెండితెరకు పరిచయం అయ్యారు. 'గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్' చిత్రాలు వినీత్‌కుమార్‌కు మంచి పేరు తీసుకొచ్చాయి.'ముక్కాబాజ్'లో నటనకు గానూ ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం 'ఛావా' మంచి పేరు తీసుకురాగా, 'జాట్', 'సూపర్‌బాయ్స్ ఆఫ్ మాలేగావ్' చిత్రాల్లో నటిస్తున్నారు.

# అందరూ నన్ను క్షమించండి
### ఇక అసభ్యత లేకుండా సినిమాలు చేస్తా: విశ్వక్‌సేన్

**హైదరాబాద్:** ఇటీవల తాను నటించిన సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడలేదని, ఇక నుంచి ప్రేక్షకులు మెచ్చేలా చేస్తానని కథానాయకుడు విశ్వక్‌సేన్ అన్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో ఆయన నటించిన 'లైలా' బాక్సాఫీస్ వద్ద మెప్పించలేకపోయింది. అంతకు ముందు 'మెకానిక్ రాకీ' పర్వాలేదనిపించినా, 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఘోర పరాజయాన్ని అందుకుంది. దీంతో



తనని ఆదరిస్తున్న ప్రేక్షకులను ఉద్దేశిస్తూ విశ్వక్ ఒక ప్రకటన విడుదల చేశాడు.ప్రస్తుతం విశ్వక్‌సేన్, 'జాతిరత్నాలు' ఫేం అనుదీప్.కె.వితో-తో 'ఫంకీ' లో నటిస్తున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి రూపొందిస్తున్నాయి. ప్రేమ, వినోదంతో కూడిన ఓ కుటుంబ కథతో ఈ సినిమా రూపొందుతోందని, అన్ని వయసుల ప్రేక్షకులూ కడుపుబ్బా నవ్వుకునేలా ఉంటుందని సినీ వర్గాలు తెలిపాయి.

# నానబెట్టిన వాల్‌నట్స్ రోజుకు 2 తింటే చాలు..


- ఆరోగ్య ప్రయోజనాలు అస్సలు ఊహించలేరు..

వాల్‌నట్ పేరు వినగానే మెదడుకు పదును పెట్టాలనే ఆలోచన వస్తుంది. వాల్‌నట్‌ను డ్రై ఫ్రూట్స్‌లో రాజు అని కూడా పిలుస్తారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తీసుకోవడం ద్వారా, మీరు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. వాల్‌నట్స్ తినటం వల్ల కలిగే కొన్ని ప్రధాన ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, మొక్కల స్టెరాల్స్, L-అర్జినిన్ వంటి పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ మూలకాలు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, రక్తపోటును తగ్గించడంలో, రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. తద్వారా గుండె



జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వాల్‌నట్స్‌లో ఉండే విటమిన్ ఇ, భాస్వరం, యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలకు రక్షణ కల్పిస్తాయి. జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. అదనంగా, వాల్‌నట్స్‌లో లభించే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధి, పనితీరులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అభ్యాస సామర్థ్యం. ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి.వాల్‌నట్స్‌లో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది డయాబెటిస్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, వాల్‌నట్‌లు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకునేలా చేస్తాయి.

వాల్‌నట్స్‌లో కేలరీలు పుష్కలంగా ఉన్నప్పటికీ, వాటిలో ఉండే ఫైబర్, ప్రోటీన్ మిమ్మల్ని త్వరగా, ఎక్కువ కాలం సంతృప్తికరంగా ఉంచుతాయి. దీని కారణంగా మీరు తక్కువ తింటారు. బరువును నియంత్రించడంలో సహాయపడతారు. అదనంగా, వాల్‌నట్స్ శరీరంలో జీవక్రియ కార్యకలాపాలను పెంచుతాయి. ఇది కేలరీలను వేగంగా బర్న్ చేయడానికి సహాయపడుతుంది. వాల్‌నట్స్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. అలాగే, వాల్‌నట్స్‌లో ఉండే రాగి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఎముకలు, కీళ్లకు అవసరం. వాల్‌నట్స్‌లో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వాల్‌నట్స్‌లో ఉండే మెగ్నీషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. అదనంగా, ఇందులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com